నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శుక్రవారం | 21 మార్చి 2025 | www.navatelangana.com

సాగునీరు విడుదల చేయాలని రాస్తారోకో



ఇరిగేషన్ అధికారుల హామీతో విరమణ
నవతెలంగాణ-నంగునూరు

అక్కెనపల్లి పెద్ద వాగు లోకి సాగునీరు తిరిగి విడుదల చేయాలని కోరుతూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ చౌరస్తాలో సిద్దిపేట-హన్మకొండ హైవే రోడ్డుపై అక్కెనపల్లి రైతులు బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రంగనాయక సాగర్ ద్వారా సాగు నీరు అందకపోవడంతో వేసిన పంటలు కాస్తా చేతికందే సమయానికి ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మోయ తుమ్మెద పెద్ద వాగులోకి సాగునీరు విడుదల చేసినప్పటికీ అక్కెనపల్లి పెద్ద వాగుపై ఉన్న చెక్ డ్యామ్‌ల్లోకి నీరు చేరక ముందే ఇరిగేషన్ అధికారులు నీటిని మరో వైపు తరలించడం సరైన విధానం కాదని మండిపడ్డారు. తక్షణమే అధికారులు మోయ తుమ్మెద పెద్ద వాగులోని అన్ని చెక్ డ్యామ్‌లను నింపేలా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులు రోడ్డుపై రాస్తారోకో చేపడుతున్నారనే విషయాన్ని తెలుసుకున్న రాజగోపాల్ పేట ఎస్సై ఎం.డి. అసీఫ్ పోలీస్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఇరిగేషన్ అధికారులు వచ్చి నీటిని విడుదల చేసేంత వరకు రాస్తారోకో విరమించబోమని రైతులు భీష్మించుకుని కూర్చున్నారు. రూరల్ సీఐ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని ఇరిగేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించగా నీటిని విడుదల చేస్తామని ఇరిగేషన్ అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకోను విరమించారు.

కార్మిక, ఉద్యోగులకు ఊరటనివ్వని బడ్జెట్



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.3,04,965 కోట్ల బడ్జెట్ కార్మిక, ఉద్యోగ వర్గాలకు ఊరటను ఇచ్చేలా లేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు విమర్శించారు. ఉద్యోగ నియామకాలకు, ఉద్యోగ కల్పనకు ఎటువంటి విధానాన్ని చేపట్టబోతున్నమో బడ్జెట్‌లో ఎక్కడా చెప్పలేదన్నారు. లక్షల సంఖ్యలో ఉన్న ప్రభుత్వ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం ఊసే లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు చెల్లించాల్సిన డీఏ బకాయిల గురించి ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు ఎదురుచూస్తున్న 2వ పీఆర్సీ గురించి మాట్లాడలేదన్నారు. 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ పరిధిలో వచ్చే లక్షలాది మంది కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు కనీస వేతనాలు జీవోలు సవరించి వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని అడుగుతున్నా.. ఈ బడ్జెట్లో కార్మిక వర్గం గురించి మాట్లాడకపోవడం విడ్డూరమన్నారు. స్కీం వర్కర్లకు వేతనాలు పెంచుతామన్న హామీ గురించి మాటే లేదన్నారు. అంగన్వాడీ, ఆశ, మున్సిపల్, వివోఏ, గ్రామ పంచాయతీ, మధ్యాహ్న భోజనం, ఇతర అనేక రంగాల కార్మికుల వేతనాల పెంపు కోసం ఈ బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం కార్మిక వర్గాన్ని నిరుత్సాహ పరచిందన్నారు. కార్మిక వర్గం కోసం ఆలోచించాలని లేని యెడల కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

రెండేండ్లుగా తప్పించుకు తిరుగుతన్న వ్యక్తి రిమాండ్‌కు



నవతెలంగాణ-పుల్కల్

మద్యం మత్తులో అత్తపై దాడి చేసి.. ఆమె కోమాలోకి వెళ్లడానికి కారకుడైన అల్లుడు రెండేండ్లుగా తప్పించుకుని తిరుగుతుండగా.. పోలీసులు చాకచాక్యంగా పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై క్రాంతికుమార్ పాటిల్ వివరాలు వెల్లడించారు. పుల్కల్ గ్రామానికి చెందిన పూజితకు 2019లో మునిపల్లి మండలం తక్కడపల్లి గ్రామ నివాసి గొల్ల కృష్ణతో వివాహం జరిపి ఇల్లరికం తెచ్చుకున్నారు.కాగా అతడు తాగడుకు బానిసై జులాయిగా తిరేవాడు. కొన్ని రోజుల తర్వాత హోటల్ పెట్టి మధ్యలోనే వదిలేశాడు. తర్వాత హైదరాబాద్‌కి వెళ్లి కారు డ్రైవింగ్ చేసేవాడు. ఈ క్రమంలో 2023 మే 16న పుల్కల్‌కు వచ్చి.. బాగా మద్యం సేవించి భార్య పూజిత, అత్త చంద్రకళతో గొడవ పడ్డాడు. ఈ క్రమంలో అత్త చంద్రకళను బలంగా కొట్టడంతో ఆమె కోమాలోకి వెళ్లింది. నాటి నుంచి అతడు పరారీలో ఉన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. గత బుధవారం రోజున కృష్ణను చాకచక్యంగా పట్టుకుని జడ్జి ముందు ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

2025 సంవత్సరానికి సంబంధించి ఆగస్టు 7న 'జాతీయ చేనేత దినోత్సవం' సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరున రాష్ట్ర ప్రభుత్వ అవార్డు అందించేందుకు చేనేత కళాకారులు/డిజైనర్ వృత్తిలో నైపుణ్యం కలిగిన చేనేత కళాకారుల నుండి దాఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు హెచ్, వెంకట రావు తెలిపారు. ఈ అవార్డు కింద విజేతలైన వారికి రూ.25000 నగదు పురస్కారం, ప్రశంసా పత్రం, మొమెంటోతో పాటు శాలువాతో సత్కరిస్తారన్నారు. దరఖాస్తుదారులు పోచంపల్లి ఇక్కత్, గద్వాల, నారాయణపేట చీరలు, జనరల్ వెరైటీస్ వంటి చేనేత రకాల్లో నైపుణ్యం కలిగి ఉండాలని సూచించారు. వీవింగ్ కేటగిరీలో 30 ఏండ్లు నిండినవారై కనీసం 10 ఏండ్ల అనుభవం కలిగి ఉండాలన్నారు. డిజైనింగ్ కేటగిరీలో 25 ఏండ్లు నిండి కనీసం ఐదేండ్ల అనుభవం ఉండాలన్నారు. అర్హులైన చేనేత నిపుణులు ఏప్రిల్ 15వ తేదీ వరకు సంగారెడ్డిలోని చేనేత జౌళి శాఖ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తుతో పాటు వారు తయారు చేసిన పూర్తి వస్త్రాన్ని కార్యాలయంలో సమర్పించాలన్నారు. అవార్డుకు సంబంధించి సేకరించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్‌తో ఆమోదం పొంది రాష్ట్ర స్థాయి కమిటీ వారికి ప్రతిపాదనలు పంపనున్నట్టు తెలిపా రు. దరఖాస్తు చేసుకున్న డిజైన్లను గతంలో ఎవరు కూడా తయారు చేసి ఉండకూడదని, నమూనాకు పంపించు వస్త్రము ఇతరుల నుంచి అమ్మటం, కొనటం చేసి ఉండొద్దని, సదరు వస్త్రం తానే స్వయంగా మగ్గంపై తయారు చేసి డిజైన్ చేసినట్టు స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు సెల్ నెం.7981901107కు సంప్రదించాలని కోరారు.


10వ తరగతి విద్యార్థులకు అల్ ది బెస్ట్



మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు
నవతెలంగాణ-సిద్ధిపేట

శుక్రవారం నుండి ప్రారంభం అయ్యే పదవతరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శుభాశీస్సులు తెలిపారు. పదవ తరగతి పరీక్షల సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తున్నానన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించామని, ఇందుకు విద్యా శాఖ యంత్రాంగంతో కలసి సమీక్ష నిర్వహించి, అన్ని వసతులు కల్పించామని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించి, సిద్దిపేట నియోజకవర్గం 100శాతం ఉత్తీర్ణత ఎలాధించాలని ఆకాంక్షించారు. మీ అమ్మ నాన్నల ఆశయాలను నెరవేరుస్తారని ఆశిస్తున్నానని, మీరు విజేతలుగా నిలవాలని ఆశీర్వదిస్తూ నేను ఉత్తరాలు పంపించానన్నారు. టెలికాన్ఫరెన్స్ నిర్వహించానన్నారు. అందరికీ ఆల్ ది బెస్ట్ తెలిపారు.

అమిత్ షాని కలిసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి



నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాను కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు డా.కె.లక్ష్మణ్‌తో కలిసి ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఆయన సతీమణి, బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి గురువారం ప్రత్యే కంగా కలిశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీ లు డీకే అరుణ, అరవింద్ ధర్మపురి, కొం డా విశ్వేశ్వర్ రెడ్డి రఘునందన్‌రావు, గోడం నగేష్ , మాల్యా కొమురయ్య , మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు పాల్గొన్నారు.

లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి



సీపీ. డాక్టర్ బి. అనురాధ
నవ తెలంగాణ సిద్ధిపేటఅర్బన్:

లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలని, పదవ తరగతి పరీక్షల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సీపీ. డాక్టర్ బి. అనురాధ అన్నారు. గురువారం సీపీ ఆఫీస్‌లో హుస్నాబాద్ డివిజన్ పోలీస్ అధికారులతో పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించి, కేసులలో గ్రీవ్, నాను గ్రీవ్ కేసుల వివరాలను ఏసిపి, సీఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, 2023, 2024 సంవత్సరంలో పెండింగ్ ఉన్న కేసులలో అన్ని కోణాల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు. డయల్ 100 కాల్స్‌పై అలసత్వం వహించవద్దని, నాన్ బేలబుల్ వారెంట్ సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. ప్రతి అధికారి విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు, విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసిపి సతీష్, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, చేర్యాల సిఐ శ్రీను, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఏఓ యాదమ్మ సూపరింటెండెంట్ మమ్మద్ ఫయాజుద్దీన్, హుస్నాబాద్ డివిజన్ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర ఇలాకాలో ఎండిన పంటలు



- సింగూరు ఎడమ కాల్వ పరిధిలో తీవ్ర నీటి ఎద్దడి
- జంగిల్ కట్టింగ్ పేర కాల్వకు నీళ్లొదలని అధికారులు
- ఆందోల్, పుల్కల్ ఏరియాలో వట్టిపోయిన బోర్లు, బావులు
- ఇప్పటికే 3 వేల ఎకరాల్లో ఎండిన వరి, జొన్న పంటలు
- తడిగుడ్డతో గొంతుగోసినట్లు చేసింద్రు: రైతులు
- నష్టపరిహారం ఇచ్చి రైతుల్ని ఆదుకోవాలి: సీపీఐ(ఎం)



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

"రోజూ ఆదాయమొచ్చే వ్యాపారాల్లేవు.. నెల నెలా జీతమొచ్చే ఉద్యోగాల్లేవు.. ఆరుగాలం కష్టపడి పండిస్తే చేతికొచ్చే పంట అమ్మితే ఖర్చులు పోను మిగిలిన సొమ్ముతో మరో ఆరు నెలలు పొట్టపోసుకునే వ్యవసాయదారులు అన్నదాతలు. పంటల సాగు తప్ప మరో జీవనాధారంలేని రైతులు యాసంగిలో ఆశపడి వరి, జొన్న వంటి ఇతర పంటలేశారు. తలాపున గోదావరి జలాలున్నా తడారి పంట పొలాలు ఎడారిగా మారాయి. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సొంత ఇలాకలో నీటి ఎద్దడి వల్ల వేల ఎకరాల్లో పంటలెండి రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ప్రభుత్వ అస్పష్టత వైఖరి.. ఇరిగేషన్ అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల మంజీరలో నీళ్లున్నా పంట పొలాలకు నీళ్లు వదలని దుస్థితి. రైతాంగానికి చెప్పకుండా క్రాప్ హాలిడే పేరిట ఎడమ కాల్వకు నీరివ్వకపోవడం, భూగర్భ జలాలు అడుగంటడంతో పొట్ట దశకొచ్చిన పంట పొలాలు పగుళ్లు పట్టి పైర్లెండిపోయాయి.

యాసంగి సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. భూగర్భ జలాలు అడుగంటి బోర్లు, బావులు వట్టి పోయాయి. ప్రాజెక్టులో నిండా నీళ్లున్నా కాల్వలకు వదలకపోవడంతో సాగు చేసిన పైర్లు ఎండిపోతున్నాయి. సంగారెడ్డి జిల్లాలో యాసంగిలో 1.95 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతాయని అధికారులు అంచనా వేయగా.. 1.15 లక్షల ఎకరాల్లోనే సాగయ్యాయి. అందులో వరి పంట కేవలం 40 వేల ఎకరాల్లోనే వేశారు. సింగూర్ ప్రాజెక్టు కింద 25 వేల ఎకరాల్లో పంటలు సాగవ్వాల్సి ఉండగా కేవలం 16 వేల ఎకరాల్లోనే రైతులు పంటలేశారు. నల్లవాగు కింద 6 వేల ఎకరాలకు గాను 4 వేల ఎకరాల్లో 15 పెద్ద చెరువుల కింద 7500 ఎకరాల్లో మిగతాది బోర్లు, బావుల కింద వరి పంట సాగైంది. పంటలు పచ్చబడి పొట్టదశకు వచ్చేసరికి నీటి ఎద్దడి ఏర్పడింది. ఎండల తీవ్రత వల్ల భూగర్భ జలాలు పడిపోవడంతో బోర్లు, బావులు సైతం వట్టిపోయి మోటర్లు నడకవ పొలాలు పగుళ్లు పట్టిపోయాయి. పచ్చటి పైర్లు ఎండిగడ్డిగా మారాయి.

మంత్రి ఇలాకలో రైతు కన్నీరు

మంత్రి దామోదర రాజనర్సింహ ప్రాతినిధ్యం వహిస్తున్న ఆందోల్ నియోజకవర్గంలో సింగూరు ప్రాజెక్టు ఉంది. ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల పరిధిలో 40 వేల ఎకరాలు, ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న చెరువులు ద్వారా మరో 10వేల ఎకరాల్లో పంటలు సాగవ్వాలి. యాసంగిలో కేవలం 16 వేల ఎకరాల్లోనే వరి సాగైంది. పుల్కల్ మండలంలో ఉన్న సింగూరు నుంచి మొదలయ్యే ఎడమ కాల్వ బస్వాపూర్, ముదిమాణిక్యం, ముదిమాణిక్యం తండా, ఇటిక్యాల ఆందోల్ మండలంలోని నాదూల్‌పూర్, కోడెకల్, బ్రహ్మణపల్లి వరకు తదితర గ్రామాల గుండా ప్రవహిస్తుంది. ఎడమ కాల్వ ఇరువైపుల డిస్ట్రిబ్యూటర్ల ద్వారా స్థిరీకరించిన ఆయకట్టు ఉంది. కాల్వ నీటితో పాటు బోర్లు, బావులు, వాగుల ద్వారా నీటి లభ్యతను బట్టి రైతులు పంటలేసుకున్నారు. ఎడమ కాల్వ పరిధిలో సాగైన వరి, జొన్న పంటలకు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయకపోవడంతో పొట్ట దశలో ఉన్న పచ్చటి పైర్లు ఎండిపోవడంతో రైతులు కన్నీరు పెడుతున్నారు. సుమారు 3 వేల ఎకరాలకు పైనే పైర్లు ఎండిపోయినట్టు రైతులు తెలిపారు. మిగతా పొలాలు పైకి పచ్చగా కనిపిస్తున్న భూమి పగుళ్లు పట్టినందున అవి కూడా ఎండిపోతున్నాయని విలపిస్తున్నారు. రైతుల పంట పొలాలు ఎండిపోతుంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం, స్థానిక మంత్రి ప్రాజెక్టు నుంచి సకాలంలో నీటిని విడుదల చేయించలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు చెప్పకుండా క్రాప్ హాలిడే

సింగూరు ప్రాజెక్టు పరిధిలో ఎడమ కాల్వ కింద యాసంగికి నీటిని విడుదల చేస్తారని ఆశపడి రైతులు వరి పంట సాగు చేశారు. సింగూరు ప్రాజెక్టు 29.917 టీఎంసీల సామర్థ్యం కలిగి ఉంది. ప్రస్తుతం 22.281 టీఎంసీల నీళ్లు అందుబాటులో ఉన్నాయి. ప్రాజెక్టు తలాపున ఉన్నా తాగునీటి అవసరాలకు తప్ప సాగునీటికి నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. చివర్లోనైనా నీళ్లిస్తారన్న ఆశతో సాగు చేసిన పైర్లకు మొదటి, రెండు నెలలు.. పెరుగుతున్న దశలో బోర్లు, బావుల్లో నీటిని ఉపయోగించారు. ఇప్పుడు అవీ ఎండిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. యాసంగిలో క్రాప్ హాలిడే ప్రకటించినట్టు రైతులకు అధికారులు అవగాహన కల్పించలేదు. కనీసం చాటింపు వేయలేదు. వ్యవసాయ అధికారులు ఎక్కడా ప్రకటన చేయకపోవడంతో రైతులు పంటలేశారు. పైర్లు ఎండుతున్న దశలో నీటిని విడుదల చేయాలని రైతులు అడిగితే అప్పుడు క్రాప్ హాలిడే ప్రకటించినట్టు అధికారులు దాటవేత ధోరణి ప్రదర్శించారని రైతు వెంకటరెడ్డి తెలిపారు.

కాల్వ పనుల్లో అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

సింగూరు ప్రాజెక్టు పరిధిలో కుడి, ఎడమ కాల్వల మరమ్మతులు, సీసీ లైనింగ్ పనులు చేపట్టాలని నిర్ణయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.168.30 కోట్ల నిధుల్ని విడుదల చేసింది. సీవెట్ సంస్థ లైనింగ్ పనులు అప్పజెప్పారు. కాల్వల మరమ్మతుల పేరిట రెండు సీజన్లకు సరిగ్గా నీళ్లివ్వలేదు. నిధులు విడుదలైనందున సకాలంలో పనులు చేయాల్సిన కాంట్రాక్టర్ అశ్రద్ధ చేస్తున్నాడు. అధికారులు సైతం పట్టించుకోకపోవడంతో కాల్వల పూడికతీత, జంగిల్ క్లియరెన్స్, మట్టి పనులే జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయ్యాకనే సీసీతో లైనింగ్ పనులు చేయాలి. నత్తనడకన పనులు సాగడం వల్ల యాసంగిలో కనీసం వారబందీ పద్ధతిలోనైనా నీళ్లు ఇవ్వని పరిస్థితి ఏర్పడింది. పనులు పూర్తవ్వకపోతే యాసంగిలోనే కాదు వర్షాకాలంలోనూ కాల్వలకు నీటిని విడుదల చేసే పరిస్థితి ఉండదు.

పంట నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి



విద్యాసాగర్, సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి

ఎడమ కాల్వకు నీరివ్వకపోవడం వల్ల ఎండిపోయిన పంటల్ని అధికారులు అంచనా వేయాలి. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.40 వేల పరిహారం చెల్లించాలి. మంత్రి జోక్యం చేసుకుని పంటలకు నీరిస్తే రైతులు నష్టపోయేవాళ్లు కాదు. కాల్వల పనుల పేరిట మూడు సీజన్లకు నీరందకపోవడంతో నియోజకవర్గంలోని రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. నష్టపరిహారం ఇవ్వకపోతే రైతులతో ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడిస్తాం.

4 ఎకరాలు ఎండిపోయింది.. బతికేదెట్ల



మల్లేశం, రైతు, కోడెకల్

ఎడమ కాల్వకు నీరిస్తరన్న ఆశతో సొంత పొలం ఎకరంతో పాటు 3 ఎకరాలు కౌలుకు తీసుకొని వరి వేశా. పొట్టదశకు వచ్చే వరకు బోరు నీళ్లు వచ్చాయి. ఎండలతో బోరు నీళ్లు పోస్తలేదు. పొలం పగుళ్లు పట్టింది. పైపులేసి మడి మడికీ నీళ్లు పట్టినా ఎండుతూ పోయింది. నెల రోజులైతే పంట చేతికొచ్చేది. కాల్వకు నీళ్లిస్తే పైర్లు ఎండేవి కావు. ఎకరాకు రూ.20 వేల పెట్టుబడి కౌలు కలిపి లక్ష అప్పు చేసిన పైరు ఎండిపోవడంతో గొర్రెల్ని మేపేందుకు కూడా ఎవ్వరూ రావట్లేదు. అప్పు తీర్చేదెట్ల.. బతికేదెట్ల. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నా మా గోస ఎవరికీ పట్టట్లేదు. ప్రభుత్వం రైతుల్ని ఆదుకోకపోతే వ్యవసాయం మానేసి పట్నంబోయి కూలిగా బతకాల్సిందే.


ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్తు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పరిశ్రమ అవసరాలకు తగ్గట్టు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యాలను అలవరచుకుంటే, ఆ రంగంలోనే లెక్కకు మిక్కిలిగా ఉపాధి అవకాశాలున్నాయని బెంగళూరులోని ఎస్ఎస్ టెక్నాలజీస్ స్పేస్ సిస్టమ్స్ ఇంజనీర్ ధనీష్ అబ్దుల్ ఖాదర్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఏరోనాటిక్స్, స్పేస్, డిఫెన్స్ లో విజయవంతమైన కెరీర్ కోసం డిజైన్ ఇన్నోవేషన్' అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. చైనా ఉత్పత్తులు, యాప్‌లపై భారత ప్రభుత్వం నిషేధం విధించాక స్వదేశీ ఉత్పత్తికి ముందుకు రావడం ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో గణనీయమైన అవకాశాలను సృష్టించిందని ధనీష్ చెప్పారు. విశ్వవ్యాప్తంగా ఉన్న పలు ప్రముఖ కంపెనీలు తామే స్వయంగా, లేదా భారతీయ కంపెనీల భాగస్వామ్యంతో భారతదేశంలో తయారీ యూనిట్లను స్థాపించడాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంద న్నారు. రక్షణ రంగ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఎల్), దాని అనుబంధ సంస్థలు దేశీయంగా రక్షణ ఉత్పత్తులను ఆవిష్కరించడానికి, తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇస్తోందని ధనీష్ చెప్పారు. రానున్న ఐదేళ్లలో రక్షణ రంగంలో పరిశోధన, ఆవిష్కరణల కోసం దాదాపు రూ.499 కోట్ల బడ్జెట్ ఆమోదించినట్టు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సాంకేతిక భాగస్వామ్యం ద్వారా మనదేశంలో రక్షణ ఉత్పత్తు ల ఉత్పత్తిని సులభతరం చేయడానికి ప్రభుత్వం ఇతర దేశాలతో అనేక అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకుంద న్నారు. దీంతో దేశవ్యాప్తంగా రక్షణ కారిడార్లు, ఏరోస్పేస్ పార్కులు నెలకొల్పుతు న్నట్టు పేర్కొన్నారు. బోయింగ్, ఎయిర్ బస్, లాక్ హీడ్ మార్టిన్, సఫ్రాన్ వంటి ప్రముఖ ఏరోస్పేస్, రక్షణ సంస్థలతో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్న విషయాన్ని కూడా ప్రస్తావించారు. గుజరాత్లో ప్రతిపాదిత ఎయిర్ బస్-టాటా విమానాల తయారీ సౌకర్యం, రక్షణలో భారతదేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని (ఎఫ్‌డీఐ) పొందే ధీరూభాయ్ అంబానీ ఏరోస్పేస్ పార్క్, హైదరాబాద్ లో తయారవుతున్నబోయింగ్ విడిభాగాలు, జీఎంఆర్ ఏరోస్పేస్ పార్కులో దేశంలోనే అతి పెద్ద విమాన ఇంజన్ నిర్వహణ, మరమ్మతు, ఓవర్ హాలింగ్ (ఎంఆర్వో) సౌకర్యాన్ని ఫ్రెంచ్ ఏరోస్పేస్ దిగ్గజం సఫ్రాన్ ఏర్పాటు చేయడం, ఏరోస్పేస్-రక్షణ రంగ తయారీకి ప్రధాన కేంద్రంగా తెలంగాణ ఎదుగుతున్న కీలక పరిణాలను ధనీస్ వివరించారు. ఈ పరిణామాలు ఏరోస్పేస్, రక్షణ రంగాలలో నైపుణ్యం కలిగిన నిపుణులకు పెరుగు తున్న డిమాండ్‌ను సూచిస్తోందని చెప్పారు.తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ.అక్తర్ ఖాన్ అతిథిని పరిచయం చేసి, సత్కరించారు. ఈ ఉపన్యాస కార్యక్రమంలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఎంఎస్ నుంచి సీఐటీయూలోకి చేరికలు



- సీఐటీయూ ద్వారానే కార్మిక సమస్యలకు పరిష్కారం
- యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

టీఐడీసీ పరిశ్రమకు చెందిన బీఎంఎస్ కార్యకర్తలు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు ఆధ్వర్యంలో గురువారం సీఐటీయూ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఐటీయూ ద్వారానే కార్మిక హక్కులు సాధించగలుగుతామన్నారు. కార్మికుల సంక్షేమం కోసం సీఐటీయూ నిరంతరం పోరాడుతుందన్నారు. చారిత్రాత్మకైనా వేతన ఒప్పందాలు సీఐటీయూకే సాధ్యమన్నారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండాలన్నారు. ఓకే పరిశ్రమంలో ఒకే యూనియన్ ఉండాలని గుర్తు చేశారు. సీఐటీయూలో చేరిన వారిలో కార్మికులు జగన్ రెడ్డి, బాబురావు,ఆనందం, ప్రశాంత్ రెడ్డి, రాజు, ఎంనాగిరెడ్డి, ఆర్‌నాగిరెడ్డి వీరేశం తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు కే.రాజయ్య, పాండురంగారెడ్డి, యూనియన్ నాయకులు భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వాసు, శేఖర్ గౌడ్, శ్రీరాములు పాల్గొన్నారు.

టెన్త్ ఎగ్జామ్స్‌పై ఓ ప్రైవేట్ స్కూల్ హెచ్‌ఎం వీడియో వైరల్



రెండ్రోజుల్లో సంజయిషీ ఇవ్వాలంటూ ఎంఈఓ ఆదేశం
నవతెలంగాణ-దుబ్బాక

టెన్త్ ఎగ్జామ్స్ గతంలో మాదిరిగా లూజ్ గా జరగడం లేవని,ఇన్విజిలేటర్లు విద్యార్థులకు ఆబ్జెక్టివ్ లు చెప్పే పరిస్థితి ప్రస్తుతం లేదంటూ, తమ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల్లో 7 గురు ఫెయిల్ అవుతారంటూ.. పట్టణంలోని గాయత్రి వివేకానంద విద్యాలయ హెచ్‌ఎం మాట్లాడిన వీడియో దుబ్బాకలోని పలు సోషల్ మీడియా గ్రూపుల్లో వైరల్ అవుతుంది. ఈ విషయం జిల్లా అదనపు కలెక్టర్, డీఈవో ల దృష్టికి చేరింది.దీంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం దుబ్బాకలోని గాయత్రి వివేకానంద విద్యాలయాన్ని మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ సందర్శించారు.గతంలో వలే పరీక్షలు లూజుగా జరగడం లేదని, విద్యార్థుల్లో మానసికంగా కుంగిపోయేలా 7 గురు విద్యార్థులు ఫెయిల్ అవుతార అంటూ ఆ వీడియోలో మాట్లాడడం విచారకరమని.. ఆ పాఠశాల హెచ్‌ఎం భాస్కర్ రెడ్డిని రెండు రోజుల్లోగా నివేదిక అందించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, ప్రభుత్వం గతంలోనైనా ప్రస్తుతం అయినా పదవ తరగతి పరీక్షల్ని పకడ్బందీగా నిర్వహించం జరుగుతుందన్నారు. ఇకమీదట మరెవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే చర్యలు తప్పని హెచ్చరించారు.

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం



- ఆగిఉన్న టూరిస్ట్ బస్సును ఢీకొట్టిన డీసీఎం
- అక్కడికక్కడే ఇద్దరు మహిళలు మృతి.. మరో 11 మందికి తీవ్ర గాయాలు
- పెద్దశంకరంపేట మండలం పోలపల్లి వద్ద ప్రమాదం

నవతెలంగాణ-వట్‌పల్లి

జాతీయ రహదారి 161పై గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగిఉన్న టూరిస్ట్ బస్సును డీసీఎం వ్యాన్ వెనకాల నుంచి బలంగా ఢీకొట్టగా.. ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండల పోలపల్లి వద్ద గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ విజయనగరం పట్టణానికి చెందిన 40మంది కర్నూలులో ప్రసిద్ధిగాంచిన శ్రీశైలం దేవస్థానానికి వెళ్లారు. అక్కడి నుంచి మహారాష్ట్రలోని తుల్జా భవాని మాత ఆలయ దర్శనం కోసం వెళ్తుండగా.. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట పోలీస్‌స్టేషన్ పోలపల్లి వద్ద కాలకృత్యాల కోసం బస్సును నిలిపారు. ఆ సమయంలో కొందరు బస్సు నుంచి కిందికి దిగారు. ఈక్రమంలోనే వెనుకనుంచి వచ్చిన డీసీఎం వ్యాన్ అతివేగంతో టూరిస్ట్ ట్రావెల్ బస్సును బలంగా ఢీకొట్టింది. దాంతో అక్కడే నిలబడిన నారాయణమ్మ(50), స్వరూపము(60) అక్కడికక్కడే మృతి చెందారు. మరో 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడ్డ వారిని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందులో నలుగురు పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శంకర్ తెలిపారు.

కార్మికులు బాగుంటేనే.. పరిశ్రమ బాగుంటుంది



- మృతి చెందిన కార్మిక కుటుంబానికి రూ.26,31,708 చెక్కు అందజేత

నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్మికులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ పరిశ్రమ మెరుగ్గా ఉంటుందని కిర్బీ పరిశ్రమ ఉపాధ్యక్షులు రాజమహేంద్ర, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజయ్య అన్నారు. మండలంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో గల కిర్బీ పరిశ్రమలో 6 నెలల క్రితం అనారోగ్యంతో ఓ కార్మికుడు మృతి చెందాడు. కాగా ఆ కార్మికుడి కుటుంబానికి రూ.2631,708 చెక్కును పరిశ్రమ ఉపాధ్యక్షులు రాజమహేంద్ర, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.రాజయ్య అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేతన ఒప్పందం ప్రకారం పరిశ్రమకు చెందిన కార్మికుడు అనారోగ్యంతో చనిపోయినందున కార్మికుల ఒకరోజు వేతనంతో పాటు రెండింతలు యజమాన్యం తరఫున చనిపోయిన కార్మికుని కుటుంబానికి అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి విఎస్ రాజు, మల్లేష్, నాగప్రసాద్, తలారి శ్రీనివాస్, మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, కవితలు పాల్గొన్నారు.

అంకెల్లో పెంచడం కాదు.. బడ్జెట్ ఖర్చు చేయాలి

- అంబేద్కర్ 'అభయహస్తం'కు నిధులు కేటాయించాలి
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అశోక్

నవతెలంగాణ-సంగారెడ్డి

అంకెల్లో పెంచడం కాదు బడ్జెట్ ఖర్చు చేయాలని.. అంబెద్కర్ 'అభయహస్తం'కు నిధులు కేటాయించి అమలు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడన్ని నిరసి స్తూ సంగారెడ్డి న్యూ బస్టాండ్ వద్ద కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్ల కార్డ్స్ పట్టుకొని గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. 2025-26 సంవత్సరానికి సంబంధించి రూ.3,04,965 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారని.. అందులో ఎస్సీలకు రూ.40,232 కోట్లు కేటాయించారన్నారు. కానీ గత సంవత్సరం కేటాయి ంచిన బడ్జెట్‌లో 30శాతం కూడా ఖర్చు చేయలేదన్నారు. ప్రతి సంవత్సరం కాగితాల్లో కేటాయింపులు చేస్తూ నిధులు మాత్రం ఖర్చు చేయడం లేదన్నారు. ఏ సంవత్సరం కేటాయి ంచిన బడ్జెట్ ఆ సంవత్సరం పూర్తిగా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అంబే ద్కర్ అభయ హస్తం పేరుతో ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్ల డిక్లరేషన్‌లో హామీ ఇచ్చిం దని ఇప్పటివరకు ఏ ఒక్క లబ్ధిదారునికి ఇవ్వలేదని ఈ బడ్జె ట్లో అంబేద్కర్ అభయ హస్తంకు అధిక నిధులు కేటాయించి ప్రారంభించాలన్నారు. దళిత బస్తీలల్లో రోడ్లు మురికి కాలువల నిర్మాణానికి ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు అధిక నిధులు కేటాయించాలని ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి బ్యాంకు లింకేజీ లేకుండా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు ప్రభాకర్, దత్తు, నాయకులుశ్రీనివాస్,నితిన్,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



లబ్దిదారులకు చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 1931లో బీసీ కులగలను చేసి 27 శాతం ఇచ్చి..ఇప్పుడు తెలంగాణలో 42శాతం రిజర్వేషన్లు పెంచి బీసీలకు న్యాయం చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందన్నారు. అనంతరం బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్ర మంలో బీసీ సెల్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఢీవైడర్‌ను ఢీకొట్టిన కారు..

ఒకరు మృతి.. నలుగురికి గాయాలు

నవతెలంగాణ-జహీరాబాద్



ఫ్లైఓవర్‌పై కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. నలుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన జహీరాబాద్ పాత ఆర్టీఓ చెక్‌పోస్ట్ దగ్గర జరిగింది. ఎస్ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్ వహీద్, కాజా ఫరీరుద్దీన్, అలీముద్దీన్, నాసిర్, ముదాసిర్ రజువుద్దీన్‌లు ముంబాయిలో షాపింగ్ కోసమంటూ టీఎస్08హెచ్ఎఫ్8183 అనే నెంబర్ గల కారులో బయల్దేరారు. ఈ క్రంలో పాత ఆర్టీఓ చెక్‌పోస్ట్ సమీపంలో ఫ్లైఓవర్‌పై కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఫరీదుద్దీన్‌ను జహీరాబాద్ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మిగిలిన నలుగురు క్షతగాత్రులను హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

అంబేద్కర్ విదేశీ విద్య నిధికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

అంబేద్కర్ విదేశీ విద్యా నిధి పథకానికి సంబంధించి సంగారెడ్డి జిల్లాకు చెందిన అర్హులైన ఎస్సీ విద్యార్థులు 2024-2025 సంవత్సరానికి సంబం ధించి ఉపకార వేతనం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఉపసంచాలకులు షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ సంగారెడ్డి జిల్లా అధికారి టి.అఖిలేష్‌రెడ్డి అన్నారు. ఇందుకు సంబంధించి ఈనెల 20వ తారీఖు నుంచి మే నెల19 తేదీ వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.విద్యార్థులు ఈ- పాస్ వెబ్‌సైట్‌లో https://telanganaepass.gov.in దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

అంకెల గారడీలా బడ్జెట్..

నవతెలంగాణ-జహీరాబాద్



ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బుధవారం రోజున అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీలా ఉన్నదని ఎస్సీస కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం విమర్శించారు. 2024- 25లో రూ.2,91,000 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టినా.. ఖర్చు మాత్రం రూ.2లక్షల 20 వేల కోట్లే చేశారన్నారు. అంటే 71వేల కోట్లు ఖర్చు పెట్టకుండా వదిలేశారన్నారు. మరి ఈ బడ్జెట్‌లో ఎంత ఖర్చు పెడతారో? అంటూ ఎద్దేవా చేశారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం చాలా తగ్గిపోయిందని.. ఉదాహరణకు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా పడిపోయిందన్నారు. దాంతో రిజిస్ట్రేషన్‌ల వల్ల వచ్చే ఆదాయం పెద్ద మొత్తంగా తగ్గిపోయిందన్నారు. దాంతో రిజిస్ట్రేషన్ల నుంచి గత బడ్జెట్‌లో రూ.13000 కోట్లు వస్తా యని అంచనా వేయగా.. కేవలం రూ.5000 కోట్లు మాత్రమే వచ్చా యన్నారు. ఎన్నికల ముందు ఎన్నో హామిలిచ్చి వాటికి బడ్జెట్‌లో కేటా యింపులు చేయలేదన్నారు. 6 గ్యారంటీల అటకెక్కాయని ఆరోపిం చారు. ఎస్సిలను మర్చిపోయారని మండిపడ్డారు. దళితబంధు ఊసే లేదని.. దాని స్థానంలో వచ్చిన అంబేద్కర్ అభయ హస్తం పథకానికి కూడా నిధులు కేటాయించలేదన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీ సంక్షేమానికి ఏడాదికి రూ.20,000 కోట్ల చొప్పున కేటాయింపులు చేస్తామన్నారని.. అది కూడా మర్చిపోయారన్నారు. నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు. ఇలా అనేక హామీలు ఇచ్చినా.. వాటికి మాత్రం బడ్జెట్ నిధులు కల్పించలేదన్నారు. విద్యా ఆరోగ్యానికి కూడా నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల క్యాంపెనింగ్



నవతెలంగాణ-సదాశివపేట

ఇంటర్ పరీక్షల చివరి రోజైన గురువారం.. సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు మునిపల్లి, కొండాపూర్, మర్పల్లి, బుదేరా, గ్రామాలలోని పరీక్షా కేంద్రాల వద్ద క్యాంపెనింగ్ చేశారు. రాబోయే విద్య సంవత్సరానికి వివిధ కోర్సులు.. వాటి ప్రాధాన్యత, అదేవిధంగా గవర్నమెంట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివితే విద్యార్థులకు వచ్చే ప్రయోజనాలు, స్కాలర్షిప్లల గురించి వివరించారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బంగ్లా భారతి మాట్లాడుతూ.. అన్ని సెంటర్ల వద్ద క్యాంపెయినింగ్ చేయడం వల్ల విద్యార్థులను కలవడం సంతోషం వ్యక్తపరుస్తూ వచ్చే విద్యా సంవత్సరానికి ఎక్కువ మొత్తంలో విద్యార్థులు జాయిన్ అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

గౌడ సంక్షేమానికి రూ.1000 కోట్లు కేటాయించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

బడ్జెట్‌లో గౌడ సంక్షేమానికి రూ.1000 కోట్లు కేటాయించాలని, కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, సంగారెడ్డి అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా నాయకులు యాదగౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2025-26 బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి రూ.68 కోట్లు మాత్రమే ప్రకటించారన్నారు. వాటితో సంక్షేమం ఎలా జరుగుతుందని విమర్శించారు. ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల సేఫ్టీ కిట్ల కోసమే రూ.200 కోట్లు అవసరమన్నారు. బడ్జెట్ కేటాయించకుండా వృత్తిదారులందరికీ ఎలా ఇస్తారన్నారు. ప్రమాదాలను ఎలా నివారిస్తారన్నారు. నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమల ఏర్పాటు, యువతీ యువకులకు ఉపాధి, రుణాలు, ఎక్స్‌గ్రేషియా తదితర అవసరాలకు టాడి కార్పొరేషన్‌కు కనీసం రూ.1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

44వ రోజు నిరవధిక సమ్మె

నవతెలంగాణ-గుమ్మడిదల



మండల పరిధిలోని నల్లవల్లి పంచాయతీ ప్యారానగర్ గ్రామ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్‌ను తొలగించాలని గురువారం 44వ రోజు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులను దృష్టిలో పెట్టుకొని పచ్చని డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని కోరారు.

అక్షర పాఠశాలను ప్రారంభించిన రాజ్‌కుమార్



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని వెలిమెల గ్రామంలో అక్షర ప్రైమరీ పాఠశాలను ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ కల్వగడ్డ రాజ్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ.. అక్షర ప్రైమరీ పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు నాణ్యమైన, ఉత్సాహబరితమైన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ షేక్ రేష్మా బేగం, డైరెక్టర్ పటాన్ చెరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్లేపల్లిలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-కొండాపూర్



మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రి తరుపున ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆసుపత్రి డీఎస్ఆర్‌సి కౌన్సిలర్ సురేష్ బాబు, కొండాపూర్ హెల్త్ ఆఫీసర్ లక్ష్మణ్ రెడ్డి, మండల వైద్యాధికారి అనుదీప్ హాజరయ్యారు. శిబిరంలో పాల్గొన్న వారికి వైద్య పరీక్షలు చేయించి, అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు ఇవ్వడం, సలహాలు సూచనలు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కటకం శ్రీనివాస్, డాక్టర్ సుకీర్తన, ఏఎన్ఎం సుమతి, సూపర్వైజర్ దీవెన, ఆశ వర్కర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రావి ఆకుపై మల్లు స్వరాజ్యం చిత్రం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా నారాయణఖేడ్‌కు చెందిన లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ రావి ఆకుపై ఆమె చిత్రాన్ని చిత్రీకరించాడు. ఈ సందర్భంగా ఆ చిత్రానికి నివాళ్లర్పించాడు.

గంగోజిపేటలో సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-చౌటకూర్



మండలంలోని గంగోజీపేటలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ సహకారంతో మంజూరైన రూ.5 లక్షలతో సీసీరోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నత్తి దశరత, మల్లారెడ్డి, మాజీ సర్పంచ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాగౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు శ్రావణ్ కుమార్, అక్బర్, రాజగౌడ్, ప్రకాష్, జైభారత్ అధ్యక్షులు ఇమ్మయ్యఫీల్డ్ అసిస్టెంట్ సత్యనందం, సెక్రటరీ మంజుల,కుమ్మరి శీను, శ్రీకాంత్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల దృష్టి లోప సమస్యలకు మెరుగైన చికిత్స

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- ఆర్‌బిఎస్‌కే ద్వారా విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ

నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యార్థుల్లో కంటి చూపు లోపాలని ముందుగా గుర్తించి మెరుగైన చికిత్సలు అందేలా ప్రభుత్వం ఉచిత కంటి పరీక్షలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సంగారెడ్డి శాంతినగర్‌లోని మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ గురుకుల బాలికల పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆర్‌బిఎస్‌కె కార్యక్రమం కిందదృష్టి లోపం ఉన్న పిల్లలకు కళ్లద్దాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ లాంఛనంగా ప్రారం భించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు నిర్ణీత లక్ష్యం నిర్దేశించుకుని చదవాలన్నారు. మొబైల్, టాబ్, కంప్యూటర్, టివి వంటి ఎలక్ట్రానిక్ ఐటమ్స్‌పై ఎక్కువ సమయం కేటాయించడంతో విద్యార్థుల్లో కంటి సమస్యలు ఎక్కువ అవుతున్నాయన్నారు. వాటి నివారణకు 2024 నుంచి రెసిడెన్షియల్ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహిస్తున్నట్టు చెప్పారు. జిల్లాలో 9 టీం ల ద్వారా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో చదు వుతున్న పిల్లలకు కంటి పరీక్షలు చేపట్టి దృష్టి లోపాన్ని గుర్తించి నాణ్యమైన కంటి అద్దాలను అందిస్తున్నామన్నారు. పిల్లలు చదువుపై ఎక్కువ దృష్టి సారించి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో 4792 మంది విద్యార్థులకు మొదటి దశ స్క్రీనింగ్ తర్వాత దృష్టిలోపం ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు. వారిని కంటి వైద్యులు పరిశీలించగా 4396 విద్యార్థులకు కంటి అద్దాలు అవసరమవుతాయని నిర్ధారించారన్నారు. దాంతో ఆ విద్యార్థులందరికీ కండ్ల అద్దాలు పంపిణీ చేస్తున్నామన్నారు. త్వరలో మిగిలిన విద్యార్థులకు కూడా కండ్లద్దాలు పంపిణీ చేస్తామన్నారు. దృష్టిలోపం సమస్యను ముందుగానే గుర్తించి సరైన సమయంలో చికిత్స తీసుకుంటే చాలావరకు సమస్య మెరుగుపడుతుందన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు చదువుపై దృష్టి సాధించి మంచి మార్కులతో ఉత్తర్యులు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిని జ్యోతి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





డంపింగ్‌యార్డ్ సమస్యపై నేడు ప్రజా బ్యాలెట్

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి పంచాయతీ పరిధి ప్యారానగర్‌లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్‌ను వ్యతిరేకిస్తూ నేడు(శుక్రవారం) ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజా బ్యాలెట్ నిర్వహించనున్నారు. ఈ ఓటింగ్లో మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని జేఏసీ, ప్రజాసంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. పోరాట వేదిక నిర్ణయం మెరుపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని.. అనంతరం కౌంటింగ్ నిర్వహిస్తామని దీనికి అన్ని గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

డ్రోన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

నవతెలంగాణ-జోగిపేట



డ్రోన్ ఆపరేటింగ్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని, ఆర్థిక అభివృద్ధి సాధించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. జోగిపేటలోని ఐకెపి కార్యాలయంలో హెటిరో కంపెనీ ఆధ్వర్యంలో మహిళలకు కిసాన్ డ్రోన్ ఆపరేటింగ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. మహిళా శక్తి గ్రూపులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు డ్రోన్ ఆపరేటింగ్ ఉపయోగపడుతుందన్నారు. దీనివలన తక్కువ నీటితో రసాయనిక ఎరువులను పిచికారి చేయవచ్చని సూచించారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద అందోల్ మండలం ఎంపిక అయిందన్నారు. రైతులకు వ్యవసాయ పనులకు తక్కువ ఖర్చుతో డ్రోన్ వ్యవస్థ అందుబాటులోకి వస్తుందన్నారు. మహిళలందరూ ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా ఎదగాలని ఆకాంక్షిం చారు. జిల్లాలో ఇప్పటివరకు ఐదు ప్రాంతాల్లో డ్రోన్స్ అందుబాటులో ఉన్నా యని, మునుముందు మరిన్ని వస్తాయన్నారు. మహిళలు ఎన్నో రంగాల్లో ముందుంటున్నారని, ఈ రంగంలో కూడా ముందుండాలని ఆకాంక్షించారు. హెటిరో కంపెనీవారు డ్రోన్ ఆపరేటింగ్ మహిళలకు నేర్పించడానికి వచ్చినం దుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, అడిషనల్ డీఆర్డిఓ జంగారెడ్డి, హెట్రో డైరెక్టర్ సుధాకర్, ఆర్డీవో పాండు, తహసిల్దార్ విష్ణు సాగర్, ఎంపీడీవో రాజేష్, ఎడిఏ రమాదేవి, ఏవో శ్రీహరి, ఏపీఎం మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐసీసీ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా, వివిధ శాఖల అధికారులతో కలసి పాల్గొని రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ ధరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్‌టిఓ, పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలను గుర్తించాలన్నారు. కొత్త బ్లాక్ స్పాట్లను గుర్తించి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులు ఈ బ్లాక్ స్పాట్ల జాబి తాను అందించాలన్నారు. నేషనల్ హైవేల కిరువేపులా చెత్త వేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారుహైవేల పక్కన ఉన్న మద్యం దుకా ణాలు, ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ఎక్సైజ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ఆర్‌అండ్‌బీ శాఖ నుంచి అసిస్టెంట్ ఇంజినీర్, పోలీసు శాఖ నుంచి ఒక అధికారి కలసి ఒక సమన్వయ బృందంగా పనిచేయాల న్నారు. ప్రధాన జాతీయ రహదారి జిల్లాలో ఉన్నందున నిర్మాణంలో ఏవైనా లోపాలు ఉన్న సరిచేయాలని, ప్రమాదాల ప్రాంతాల్లో వెంటనే అందుబాటులో ఉండేలా అంబులెన్సులు, పెట్రోలింగ్ వాహనాలు, జేసీబీ, క్రేన్లు ఉండాలని సూచించారు. స్పీడ్ గన్ తనిఖీలు క్రమం తప్పకుండా రొటీన్ పద్ధతిలో కాకుండా ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రమాదాలకు ఆస్కారం ఉన్న మూల మలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, నిర్మాణ లోపాలను పరిష్కరించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రమాద ప్రాంతాలలో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రవాణా శాఖ అధికారులు వాహనాల లోడ్ ఫిట్‌నెస్‌ను పర్యవేక్షించాలని సూచించారు. ఆర్టీసీ డ్రైవర్లు, ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లు రోడ్డు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచిం చారు. పోలీస్, ఆర్‌అండ్‌బీ, రోడ్ ట్రాన్స్‌పోర్ట్, ఆర్టీసీ, పంచా యతీ రాజ్, జాతీయ రహదారుల వంటి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ మాధురి, అదనపు ఎస్పీ సంజీవరావు, జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి, జిల్లా రవాణా అధికారిని అనిత, ఆర్డీఓలు, ఆర్అండ్‌బి అధికారులు, పోలీస్, రవాణా, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల సంస్థ, ఆర్టీసీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వందశాతం పన్ను వసూలు కృషి

- అమీన్‌పూర్ మున్సిపాల్టీ స్పెషల్ ఆఫీసర్ వాణిశ్రీ

నవతెలంగాణ-అమీన్‌పూర్



అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలో వందశాతం పన్నులు వసూలు చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని జిహెచ్ఎంసి జాయింట్ కమిషనర్, అమీన్‌పూర్ మున్సిపాల్టీ స్పెషల్ ఆఫీసర్ వాణిశ్రీ అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడు తూ.. మున్సిపాల్టీ పరిధిలోని అన్ని కాలనీల ప్రజలు పన్నులు కట్టేందు కు సహకరించాలని కోరారు. ఇప్పటికే ఆయా కాలనీల్లో ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయడంతో పాటు బిల్ కలెక్టర్లు వార్డుల వారీగా అందు బాటులో ఉండి పన్నులు వసూలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే అమీ న్పూర్ మున్సిపల్ అధికారులు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బందితో ప్రత్యేక రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి వందశాతం లక్ష్యంగా పన్నులు వసూలు చేసేందుకు నిరంతరం మానిటరింగ్ చేస్తున్నామన్నారు.ఎక్కువ బకాయిలు ఉన్న వారిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా మున్సిపాల్టీని వ్యాపారస్తులు ట్రేడ్ లైసె న్స్‌లను ఈ నెల చివరి వరకు రెన్యువల్ చేసుకో వాలని కోరారు. లేని యెడల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు 65 శాతం పైన పన్ను వసూలు చేశా మని.. మిగిలిన ఈ పది రోజులు ఉన్న అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏదైనా సందేహాలుంటే మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నిజం నిప్పులాంటిది..

- హరీశ్‌రావుపై పెట్టిన కేసులో ఎట్టకేలకు నిజం గెలిచింది
- ఎమ్మెల్యే మాణిక్‌రావు

నవతెలంగాణ-జహీరాబాద్

నిజం నిప్పులాంటిదని.. ఆలస్యమైనా తప్పకుండా బయట పడుతుందని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావుపై కావాలనే ఫోన్ ట్యాపింగ్ కేసు పెట్టి ఇరికించే ప్రయత్నం చేశారని.. కానీ అది బోగస్ కేసు అని హైకోర్టు స్పష్టం చేసిందన్నారు. ఈ మేరకు కేసును కొట్టి వేస్తూ తీర్పునివ్వడం హర్షణీయమన్నారు. న్యాయస్థానంలో చివరికీ నిజమే గెలిచిందన్నారు. ప్రశ్నించే గొంతుకైన హరీశ్‌రావును అణిచివేయలని చూసిన సీఎం రేవంత్‌రెడ్డి మరియు ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదన్నారు. ఇప్పటికైనా విమర్శలు చేయడం, అసత్య ప్రచారాలు చేయడం మానకోవాలన్నారు. ఈ మేరకు హరీశ్‌రావును దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఏరోళ్ళ శ్రీనివాస్‌తో కలిసి అభినందించినట్టు తెలిపారు.

క్యాంపు కార్యాలయంలో సంబురాలు..

జహీరాబాద్ క్యాంపు కార్యాలయంలో బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్ మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పు ప్రభు త్వానికి చెంపపెట్టు లాంటిదన్నారు. ప్రతిపక్షాలపై కక్ష సాధించ డానికి కేసులతో వేధించాలనుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది ఒక గుణపాఠం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ యూసుఫ్, పట్టణ మాజీ అధ్యక్షులు మహమ్మద్ యాకుబ్, మోహియుద్దీన్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండిమోహన్ సీనియర్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా సీనియర్ నాయకులు ప్రభు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





వేతనాలు పెంచకుంటే 'ఛలో హైదరాబాద్'

- కార్మిక, ఉద్యోగులకు ఊరట ఇవ్వని బడ్జెట్
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్




రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో కార్మిక, ఉద్యోగులకు ఎలాంటి ఊరట దక్కలేదని.. కాబట్టి బడ్జెట్‌లో కార్మికుల వేతనాలు పెంపు కోసం సవరణ చేయాలని.. లేని యెడల 'ఛలో హైదరాబాద్' నిర్వహిస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు హెచ్చరించారు. నారాయణఖేడ్ పరిధిలోని యూనియన్ ఆఫీసులో సీఐటీయూ కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.3,04965 కోట్ల బడ్జెట్.. కార్మిక వర్గానికి ఉపయోగపడే విధంగా లేదన్నారు. ఉద్యోగ నియామకాలకు, ఉద్యోగ కల్పనకు ఎటువంటి విధానాన్ని చేపట్టబోతున్నమో ఎక్కడ చెప్పలేదన్నారు. లక్షల సంఖ్యలో ఉన్న ప్రభుత్వ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం మాటనే లేదన్నారు. ఈ బడ్జెట్ కార్మికవర్గాన్ని నిరుత్సహ పరిచిందన్నారు. బడ్జెట్లో కార్మిక వర్గం కోసం ఆలోచించాలని లేకుంటే కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఇప్పటికైనా బడ్జెట్లో సవరణ చేసి కార్మికులు రాష్ట్ర రంగాల కార్మికుల వేతనాల పెంపు కోసం ఆలోచించా లన్నారు. లేనియెడల ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి ఎన్.రమేష్, నాయకులు సతీష్, ఎల్లయ్య, శివరాజ్, నర్సింలు, బాలప్ప, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో 'ఇంటర్నేషనల్ డే ఆఫ్ హ్యాపీనెస్'

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 'ఇంటర్నేషనల్ డే ఆఫ్ హ్యాపీనెస్' ప్రోగ్రాంను హెచ్ఎం సఫియా సుల్తానా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కామెడీ కథలు, జోక్స్, పెయింటింగ్ వంటి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చారు.



విద్యాశాఖకు తగ్గిన కేటాయింపులు





నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యాశాఖకు గతేడాది కంటే 0.20శాతం కేటాయింపులు తగ్గాయని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న 15శాతం హామీకి ఆమడదూరంలో కేటాయి ంపులు ఉన్నాయని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.అశోక్, ప్రధాన కార్యదర్శి బి.సాయిలు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రూ.304,965 కోట్ల బడ్జెట్లో విద్యకు కేవలం రూ.23108 కోట్లు (7.57శాతం) నిధులు మాత్రమే కేటాయించా రన్నారు. విద్యాశాఖ పరిధిలో ఉన్న 26067 పాఠశాలలను గాలికొదిలేసి, రెసిడెన్షియల్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి మాత్రమే ప్రభుత్వం మాట్లాడుతున్నదన్నారు. గురుకులాల్లో చదివేది 5.5 లక్షల మంది మాత్రమే అని.. కానీ ప్రభుత్వ, జిల్లాపరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో 16 లక్షల మంది విద్యార్థులు చదువుతారన్నారు. వారిలో అత్యధికులు బడుగు బలహీన వర్గాల వారు బాల బాలికలే ఉంటారన్నారు. వారికి నాణ్యమైన విద్య అందించడానికి ఈ కేటాయింపులు సరిపోవన్నారు. విద్యాశాఖ పరిధిలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, మెరుగైన మధ్యాహ్నభోజనం అందించేందుకు, నాణ్యమైన విద్యను అందించడానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా విద్యకు 15శాతం నిధులు కేటాయించాల డిమాండ్ చేశారు.

భవితలో షార్ట్ టర్మ్ ఎంసెట్ కోచింగ్

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో క్లోప్రాసిస్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఎంసెట్ షార్ట్ టైం కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజ్ తెలిపారు. మార్చి 24 మరియు 25 తేదీల్లో ఉచిత డెమో తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు షార్ట్ టైమ్ కోచింగ్‌కి సంబంధించిన కరపత్రాన్ని గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి, కళాశాల డైరెక్టర్ మధుకర్ రెడ్డి, రాజు, అధ్యాపకులు మల్లేశం, నీలోత్పల్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
శుక్రవారం | 21 మార్చి 2025 | www.navatelangana.com

పరిశ్రమల యాజమాన్యాల ఇష్టరాజ్యం

- అనుమతి లేకుండా భవనాల నిర్మాణం
- పరిశ్రమను సందర్శించిన డీఎల్ పీఓ అనిత



నవతెలంగాణ-నర్సాపూర్

హత్నూర మండల పరిధిలోని బోరపట్ల గ్రామ సమీపంలో ఉన్న అరబిందో ఫార్మా పరిశ్రమ, కొత్తగా నిర్మిస్తున్న శ్రీ సాయి ప్యాకేజ్ పరిశ్రమల యాజమాన్యాలు ఇష్టానుసారంగా అనుమతి లేకుండా బిల్డింగులు నిర్మిస్తున్నారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ రోడ్డును ఆక్రమించి ఎక్కడపడితే అక్కడ వాహనాలను నిలుపుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో గ్రామ ప్రజలకు రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అదేవిధంగా కంసాన్, న్యూ రేటి కుంటలను ఆక్రమించి అందులో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఈ విషయమై గ్రామస్తు గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేయగా గురువారం డి ఎల్ పి ఓ అనిత ఆకస్మికంగా పరిశ్రమలను తనిఖీ చేసి అక్రమ కట్టడాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ యూసుఫ్ ఖాన్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాకేష్ కుమార్, గ్రామస్తులు తలారి మల్లేశం, పి శ్రీశైలం, ఎం ఆంజనేయులు ఉన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

- నర్సాపూర్ సిడిపిఓ హేమా భార్గవి




నవతెలంగాణ-కౌడిపల్లి

బాల్య వివాహాలతో అనర్థాలు జరుగుతాయని పెళ్లీడు వచ్చిన తర్వాత పెళ్లిళ్లు చేయాలని నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ హేమ భార్గవి తెలిపారు. బుధవారం రాత్రి కౌడిపల్లి మండలం తునికి నల్ల పోచమ్మ దేవి జాతరలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, మహిళా శిశు ఆరోగ్యం తదితర అంశాలపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హేమ భార్గవి మేడం మాట్లాడుతూ పెళ్లివయస్సు వచ్చేవరకు పిల్లలకు పెళ్లిళ్లు చేయొద్దు అన్నారు. ఆరోగ్యం పట్ల మహిళలు పిల్లలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పంపిణీ చేసే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. సమస్యలు ఉంటే హెల్ప్ లైన్, పోలీసులకు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు లక్ష్మీ, సంతోష, సఖి, వైసిపిఎస్ చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధులు గంగాధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కొండాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

- రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావ్


నవతెలంగాణ-మనోహరాబాద్



మండలంలోని కొండాపూర్ పంచాయతీ కార్యాలయ ఆవరణ లో లో ఈనెల 21న ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావ్, జిల్లా శాఖ చైర్మన్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, ప్రదాన కార్యదర్శి సుభాష్‌చంద్రబోస్, కోశాధికారి డిజి శ్రీనివాస శర్మలు తెలిపారు. గురువారం మండలంలోని కొండాపూర్‌లో ఉచిత వైద్య శిభిరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి సీఈవో ప్రొఫెసర్ శ్రీరాములు ఆదేశాలతో వీఎస్‌టీ ఇండస్ట్రీస్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిభిరం ఉదయం తొమ్మిది గంటల నుంచి మద్యాహ్నం 2 గంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిభిరంలో పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను ఇవ్వడంతో పాటు ఒక వేళ ఆపరేషన్ అవసరమున్న వారికి కూడా ఉచితంగా చేయించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు యాదగిరి, దామోదర్‌రావ్, సతీష్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి అండ

నవతెలంగాణ-నర్సాపూర్




ఆసుపత్రులలో చికిత్స పొంది ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఎంతో అండ అని కాంగ్రెస్ నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సాపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.4.50 లక్షల మంజూరు కాగా, అట్టి చెక్కులను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- మండల సమైక్య అకౌంటెంట్ కొండి మల్లేశం
- విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ


నవతెలంగాణ-నర్సాపూర్



విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆవంచ గ్రామానికి చెందిన, మండల సమైక్య అకౌంటెంట్ కొండి మల్లేశం అన్నారు. గురువారం ఆవంచ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివి, పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు కొండి మల్లేశం తన వంతు సాయంగా విద్యార్థులకు పరీక్షల సామాగ్రి ప్యాడ్, పెన్స్ ,హాల్ టికెట్ కవర్ అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాజా అలీ, ఉపాధ్యాయులు రాజు, గణేష్ ,అనిల్ కుమార్, సులోచన, దుర్గాదేవి తదితరులు ఉన్నారు.

ఎల్ఆర్ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నార్సింగి



అనధికారలే అవుట్, ప్లాట్‌లను సక్రమం చేసుకోవడం కోసం ప్రభుత్వం చేపట్టిన ఎల్ఆర్ఎస్ పథకాన్ని మండల ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎంపీడీవో ఏ.ఆనంద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 2020లో ఎల్ఆర్ఎస్ పథకాన్ని ప్రవేశ పెట్టిందని, మండలం నుంచి 135 మంది ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ నెల 31 లోగా ఎల్ఆర్ఎస్ చెల్లించిన వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీ అవకాశాన్ని కల్పించిందని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వరి పంటను పరిశీలించిన వ్యవసాయాధికారి


నవతెలంగాణ-నర్సాపూర్



మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామంలోని వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి దీపిక సందర్శించి పరిశీలించారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున వరి ఎండిపోకుండా పలు సూచనలు చేశారు. నీటి ఎద్దడి ఉన్న పొలాలలో ప్రత్యామ్నాయ తడులు వేసి వరిని కాపాడుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు దుర్గాప్రసాద్, చంద్ర వేణి, రైతులు ఉన్నారు.

పీసీసీ చీఫ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-శివ్వంపేట



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో గురువారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల పార్టీ సీనియర్ నాయకులు, గౌడ సంఘం జిల్లా నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శివ్వంపేట మాజీ ఎంపీటీసీ జంగం విజయ వెంకటేష్, నాయకులు మాజీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌ను కలిసి పార్టీ సంస్థాగత సమస్యలపై వినతి పత్రం అందజేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అవకాశాలను కల్పించాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లినట్లు మండల సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీఏ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన కేసులో నిందితుల అరెస్ట్

- ఎస్ఐ మధుకర్ రెడ్డి


నవతెలంగాణ-శివ్వంపేట

అక్రమంగా ఇంట్లోకి చొరబడి విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచిన కేసు విషయంలో కారకులైన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రాచుపల్లి బాలయ్య, బిక్షపతి అన్నదమ్ములు కాగా బోరు వేసుకునే విషయంలో బిక్షపతి, బాలయ్య కుటుంబాలకు గొడవ జరుగగా అది కాస్త పెద్దదై బాలయ్య బోరు వేయకుండా దారికి ఇబ్బందులు కలగడానికి నీళ్లు పెట్టినాడని కొద్ది సేపు గొడవ పడి ఎవరింటికి వారు వెళ్ళిపోయినరాని తెలిపారు. అర్ధరాత్రి బిక్షపతి అతని కొడుకులు ప్రసాద్, రాజు బాలయ్య ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ఇనుప రాడ్లతో ఇటుక పెళ్లలతో బాలయ్య అతని భార్యను చంపడానికి ప్రయత్నించారని బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బిక్షపతి, రాజు, ప్రసాద్ పై హత్యయత్నం కేసు నమోదు చేసి నిందితులను మెదక్ కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్లు, సిబ్బంది పాల్గొన్నారు.



అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత చట్టం తీసుకురావాలి

- 21న జరిగే అసంఘటిత రంగ కార్మికుల మహాధర్నను జయప్రదం చేయాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆజమర్రి మల్లేశం




నవతెలంగాణ-వెల్దుర్తి

అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత చట్టం తీసుకురావాలని, హమాలి ట్రాన్స్ పోర్టు కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆజమర్రి మల్లేశం డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో అసంఘటిత రంగ హమాలి కార్మికులతో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ నియమించి బోర్డు నిధులు దుబారా చేయకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలన్నారు. బీడీ కార్మికులకు జీవన భృతి కనీస వేతనాల జీవో విడుదల చేయాలని ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21న హైదరాబాదు లో ఇంద్ర పార్క్ వద్ద అసంఘటిత రంగ కార్మికుల మహా ధర్నా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 11.5 లక్షల మంది కార్మికులకు హెల్పర్ బోర్డు స్వయంగా కార్డులను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. నిలిపివేయబడ్డ బీడీ కార్మికుల కనీస వేతన జీవోను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 21న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహా ధర్నాలో అసంఘటిత రంగ కార్మికులు ఆటో, హమాలి, ట్రాన్స్పోర్ట్, బీడీ వంటి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని అసంఘటిత కార్మిక లోకానికి సిఐటియు మెదక్ జిల్లా కమిటీ పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గౌరీ హమాల్ యూనియన్ కార్మికులు సాయిలు వెంకట్ సత్యం బాబు లక్ష్మణ్ బాబు తదితరులు పాల్గొన్నారు


ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి




అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 21న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని మెదక్ టౌన్‌లో కరపత్రం విడుదల చేశారు. అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 21న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ టౌన్ కార్యదర్శి సంతోష్ అన్నారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ భవన నిర్మాణం, హమాలి, ట్రాన్స్ పోర్ట్, బీడీ రంగం వంటి అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఇందిరా పార్క్‌లో జరిగే ధర్నాకు కార్మిక వర్గం అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం, వలస కార్మికుల చట్టం రద్దవుతాయని రాష్ట్ర వెల్ఫేర్ బోర్డులు నిర్వీర్యమై భవన నిర్మాణ కార్మికులకు ప్రస్తుతం అందుతున్న పథకాలు కూడా రద్దు అవుతాయన్నారు. అడ్డా మీద హమాలిలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పోరాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, వారి సంక్షేమం కోసం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని ఆటో సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారని విమర్శించారు. బీడీ కార్మికులకు 2014 కటాఫ్ తేదీని తొలగించి 4000 భృతి ఇస్తామని బీడీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా నూతన కార్మిక చట్టాల ద్వారా కార్మిక హక్కులను కాల రాయాలని చూస్తున్నారని విమర్శించారు. అందుకే హమాలి ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని బీడీ కార్మికులకు జీవన భృతి కనీస వేతనాల జీవో విడుదల చేయాలని భవన నిర్మాణ కార్మికులకు అడ్వైజరీ కమిటీని నియమించి బోర్డు నిధులను అర్హులైన కార్మికులకు ఖర్చు చేయాలని తదితర డిమాండ్లతో చేపడుతున్న ఈ మహా ధర్నా కార్యక్రమానికి జిల్లా నుంచి కార్మిక వర్గం అధిక సంఖ్య లో హాజరై జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ టౌన్ నాయకులు బాలనర్సు, సాయిలు, శ్రీశైలం, గట్టయ్య, నవీన్ కుమార్ లు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో బ్యాగుల పంపిణీ







నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం వడియారం ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రీయ గ్రామీణ సాక్షరతా మిషన్, భారత్ సర్కార్ వారి సహకారంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నట్లయితే మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్య పుస్తకాలు, రాగి జావా, వారానికి మూడు గుడ్లు వంటి సదుపాయాలు, స్కాలర్ షిప్‌లు కూడా వస్తాయని, అందుకు తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వసంత, సంతోషిమాత , విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

రాష్ట్రీయ గ్రామీణ సాక్షరతా మిషన్ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరంలో యూ-డైస్‌లో నమోదు చేయబడిన ఒకటీ, రెండవ తరగతి చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా బ్యాగులను ఉచితంగా అందించారు. మండలానికి ఒకటీ, రెండో తరగతులకు మొత్తం మీద 206 బ్యాగులు వచ్చాయి. వాటిని మండలంలోని 14 పాఠశాలకు పంపిణీ చేయగా, పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఒకటీ, రెండొ తరగతిలో ఉన్న 36 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమలో ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మశ్రీ, ఉపాధ్యాయులు లావణ్య, అనిత, కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని 22 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ఒకటవ తరగతికి విద్యార్థిని విద్యార్థులకు 232 స్కూల్ బ్యాగ్స్‌ను మండల ఎంఈఓ సాంగాని యాద గిరి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఇంచార్జి హెచ్ఎం మహేందర్, శ్రీనివాస చారి, సాగరిక, సి ఆర్ పి రాజు తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి



నవతెలంగాణ-వెల్దుర్తి: మండల పరిధి ధర్మారం గ్రామంలో గురువారం మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ వ్యవసాయ పంటలను పరిశీలించారు. గ్రామంలోని వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఎండలు తీవ్రంగా పెరిగిన నేపథ్యంలో యాసంగి సీజన్లో వరి పంటలు కాపాడుకునేందుకు రైతులు కృషి చేయాలన్నారు. నీరు లేక పోవడం వలన చీడపీడలు తెగుళు వచ్చే ఆస్కారం ఉంటుందన్నారు. మార్చి చివరిలో పొట్ట దశలో ఉంటుందన్నారు. ఈ పరిస్థితుల్లో వరికి నీరు లేకపోతే దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందన్నారు. అందుకు రైతులు జాగ్రత్తగా నీటి తడులు ఆరిపోకుండా చూసుకోవాలని సూచించారు. నీటి ఎద్దడి ఉన్న పొలాల్లో ప్రత్యామ్నాయంగా తడులు ఇచ్చుకుంటూ వరిని కాపాడుకోవాలని అందులో భాగంగానే వరికి అవసరం మేరకు మాత్రమే నీరు ఇవ్వాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వందన రైతులు పాల్గొన్నారు.

ఎంపీ ఈటెల రాజెందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు






నవతెలంగాణ-మనోహరాబాద్

మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు గురువారం ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మండలం మునీరాబాద్ గ్రామ పరిధిలో గల ఆయన నివాసంలో జరిగిన జన్మదిన వేడుకలకు మనోహరాబాద్ మండలం కాళ్ళాకల్ గ్రామానికి చెందిన జిల్లా ముదిరాజ్ నాయకులు పార్టీ రాష్ట్ర నాయకులు పురం మహేశ్వర్ ముదిరాజ్, ముప్పిరెడ్డిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ సాదు సత్యనారాయణ, కాళ్ళాకల్ గ్రామ పార్టీ నాయకులు, కొత్తూరి మహేష్‌లతో పాటు ఆయా మండలాల నుంచి అధిక సంఖ్యలో ముదిరాజ్ నాయకులు పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లి పూలమాలలతో శాలువాలు కప్పి ఈటెల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పార్టీ రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు కాళ్ళాకల్ సర్పంచ్ నత్తి మల్లేష్, ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లి ఎంపీ ఈటెల రాజెందర్‌కు శాలువాలు కప్పి బొకెతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండలం నుండి అధిక సంఖ్యలో పారశ్రీస్తీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దౌల్తాబాద్‌లో ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ అధికారుల దాడులు

- కల్తీ కల్లులో కలిపే నిషేధిత ముడి సరుకు స్వాధీనం
- ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకున్న ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ అధికారులు.



నవతెలంగాణ-నర్సాపూర్

అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ అధికారి జి .శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్, సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ అధికారులు సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలోని ఆర్టీసీ బస్ స్టాప్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో కల్తీ కల్లు తయారీకి ఉపయోగించే ఆల్ఫ్రా జోలం, డైజోఫామ్‌లను అక్రమంగా అమ్మకాలు చేపడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కలిసి, మెదక్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ అధికారి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు, ఇద్దరు ఎస్ఐలు ఏడు మంది కానిస్టేబుల్‌లతో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన భిక్షుల రాజాగౌడ్, సంగారెడ్డి జిల్లా దుబ్బాక మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన నర్సా గౌడ్‌లు 503 గ్రాముల ఆల్ఫ్రాజోలం, 17 గ్రాముల డైజోఫామ్ కల్తీ కల్లు తయారు చేసే ముడి సరుకులు అమ్ముతుండగా పట్టుపడ్డారని అధికారులు తెలిపారు. పట్టుబడ్డ వ్యక్తులు చుట్టుపక్క గ్రామాల్లో కావాల్సిన వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్మడం దానిద్వారా డబ్బు సంపాదించేవారని తెలిపారు. దీని విలువ సుమారు రూ5.50 లక్షలు ఉంటుందని అధికారులు వెల్లడించారు. అనంతరం సంగారెడ్డి జిల్లా ఆందోల్ ఎక్సైజ్ కార్యాలయానికి తరలించామని అధికారులు తెలిపారు, ఈ తనిఖీల్లో సిఐలు వీణరెడ్డి, చంద్రశేఖర్, గాంధీ నాయక్, ఎస్సైలు, అనిల్ కుమార్, యాదయ్య, కానిస్టేబుల్ మల్కయ్య రామారావు, అమతుల్ కరీం, వివేక్, అనిల్ కుమార్, ప్రహ్లాద్, సతీష్ మోహన్ తదితరులు ఉన్నారు.

బోరు విషయంలో గొడ్డలి కొడవళ్లతో దాడి

- అన్న కుటుంబంపై తమ్ముడి కుటుంబం అర్ధరాత్రి దాడి


నవతెలంగాణ-శివ్వంపేట



పాత కక్షలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ బోరు విషయంలో అన్నదమ్ముల కుటుంబాలు అర్ధరాత్రి గొడవ పడిన విషయం గురువారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, బాధిత కుటుంబసభ్యుల కథనం ప్రకారం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఐదుగురిక రాచుపల్లి బాలయ్య, రాచుపల్లి బిక్షపతిలు స్వంత అన్నదమ్ములు. రాచుపల్లి బాలయ్యకు రెండు ఎకరాల పొలం ఉండగా అందులో ఉన్న వ్యవసాయ బోరు నుంచి నీరు రాకపోవడంతో పొలం బీటలు వారి ఎండిపోతున్న విషయం గ్రహించి తన ఇంటిపక్కనే పొలం ఉండడం, ఇంట్లో బోరువేసుకుంటే ఇంటితో పాటు పొలానికి నీటిని వాడుకోవచ్చని భావించి బాలయ్య బుధవారం రాత్రి ఇంటివద్ద ఏర్పాట్లు చేసుకున్నాడు. ఇప్పటి నుండో రాచుపల్లి బాలయ్య, రాచుపల్లి బిక్షపతి కుటుంబాలకు పాత కక్షలు ఉండడంతో బాలయ్య ఇంటికి బోరు బండి రావాలంటే బిక్షపతి పొలంలో నుండే రావాల్సి ఉండగా బిక్షపతి బీడుగా ఉన్న పొలంలో నుంచి బోరు బండి రాకుండా అడ్డంకిగా అందులో నిండుగా నీరు పారించాడు. మాకు బోరు బండి రాకుండా నీరు ఎందుకు పారించావని ఇరు కుటుంబాలు ఒకరికొకరు దుషించుకున్నారు. బుధవారం రాత్రి రెండు గంటల ప్రాంతంలో రాచుపల్లి బిక్షపతి, కుమారులు ప్రసాద్, రాజు, భార్య సుశీల నలుగురు కలిసి బాలయ్య కుటుంబంపై గొడ్డలి, కర్రలు, రాళ్లతో దాడి చేశారని, దాడిలో రాచ పల్లి బాలయ్య, కుమారులు నరసింహులు, యాదగిరి, కోడలు అంజమ్మ, భార్య పున్నమ్మలకు తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. అదే రాత్రి నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా అక్కడినుంచి పరిస్థితి విషమంగా ఉండడంతో సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయమై బాధితుల పిర్యాదు మేరకు శివ్వంపేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇరు వర్గాల మధ్య ఘర్షణ


- 8 మందిపై కేసు నమోదు
- రెడ్డి ఖానాపూర్‌లో పోలీస్ పికెటింగ్
- హత్నూర ఎస్ఐ సుభాష్



నవతెలంగాణ-నర్సాపూర్

రెండు కుటుంబాల మధ్య స్థల వివాదంలో గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. ఈ ఘర్షణకు కారణమైన 8 మందిపై కేసు నమోదు చేసినట్లు హత్నూర ఎస్ఐ సుభాష్ తెలిపారు. ఎస్సై సుభాష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని రెడ్డి ఖానా పూర్ గ్రామంలో కుమ్మరి బాలయ్య అనే వ్యక్తి ఇంటి నిర్మా ణం కోసం ఇసుక, డస్ట్, మెటీరియల్‌ను మస్కూరి కృష్ణ స్థలంలో పోసుకోవడం కోసం అడగగా ఇద్దరి మధ్య సమ న్వయంతో ఇసుక, డస్ట్‌ను కుమ్మరి బాలయ్య, మస్కూరి కృష్ణ స్థలంలో వేశాడు. ఇద్దరు బాగానే ఉండగా, అంతలోనే వారి మధ్య మనస్పర్ధాలు రావడంతో మచ్కూరి కృష్ణ, తన స్థలంలో వేసిన ఇసుక డస్ట్ వెంటనే తీసేయాలని కుమ్మరి బాలయ్యకు తెలిపాడు. అంతలో బాలయ్య అతని కుమా రుడు కుమ్మరి ప్రశాంత్ వచ్చి మచ్కూరి కృష్ణను ఇప్పటికిప్పుడే ఇసుకను డస్ట్ తీయలేమని కొద్ది సమయం కావాలని కృష్ణను అడిగాడు. దీంతో మచ్కూరి కృష్ణ నిరాకరించడంతో కుమ్మరి ప్రశాంత్ మస్కూరి కృష్ణ ఒకరిపై ఒకరు మాటలు పెంచుకోవడంతో పాటు దాడులు చేసుకు న్నారు. దీంతో గ్రామంలోని గ్రామస్తులు 100 కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో గ్రామానికి వెళ్లి పోలీసులు నచ్చ చెప్పారు. దీంతో గొడవ సర్దుమనగగా, మరుసటి రోజు కుమ్మరి ప్రశాంత్ మస్కురి కృష్ణ మళ్లీ గొడవకు దిగారు. దీంతో ఇద్దరి మధ్య గొడవ పెరిగి ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసిందని పోలీసులు తెలిపారు. కాగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ సుభాష్ తెలిపారు. ఘర్షణలకు పాల్పడిన 8 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుభాష్ తెలిపారు.

సెగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు ప్రారంభం



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

మండలంలోని ఎస్ కొండాపూర్ గ్రామంలో గురువారం సెహ్గల్ ఫౌండేషన్, హెచ్‌డిఎఫ్‌సి పరివర్తన్ భాగస్వామ్యంతో పాఠశాల అభివృద్ధి పనులను ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ, మండల విద్యాధికారి పుష్పవేణి పాల్గొన్నారు. సెహ్గల్ ఫౌండేషన్ అడ్మిన్ మేనేజర్ శ్రీ బాలరాజ్ పాఠశాల ప్రధాన గేటును ప్రారంభించడం ద్వారా అధికారికంగా ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుకు రామచంద్రం, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు సెహ్గల్ ఫౌండేషన్ బృందానికి హృదయపూర్వక స్వాగతం పలికారు. అనంతరం, సెహ్గల్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ లీడ్ సునీల్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన త్రాగునీటి సదుపాయాన్ని ప్రారంభించారు. శుద్ధి చేసిన త్రాగునీరు అందించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. మండల విద్యాధికారి పుష్పవేణి నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థులు మరింత బాగా నేర్చుకునే విధంగా ఇది రూపొందించబడిందని తెలిపారు. జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించి, సెహ్గల్ ఫౌండేషన్ , హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ భాగస్వామ్యంతో జరిగిన పాఠశాల అభివృద్ధిని ప్రశంసించారు. పాఠశాల పునర్నిర్మాణం, మౌలిక వసతుల కల్పన ద్వారా విద్యార్థులకు మంచి పాఠశాల వాతావరణం అందించగలుగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుకు రామచంద్రం మాట్లాడుతూ, సెహ్గల్ ఫౌండేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సహాయంతో తమ పాఠశాల రూపురేఖలు మారిపోయాయని, విద్యార్థులకు ఉత్తమ వాతావరణం అందించగలుగుతున్నామని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శేహ్గల్ ఫౌండేషన్ బృందాన్ని, ఎంఈఓ, పాఠశాల అధ్యాపకులను గ్రామస్తులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మూడ రవీందర్, దొంత కృష్ణ, దొంత వెంకటేశం, ముసలాయ చంద్ర గౌడ్, గోపన్ సంతోష్, వడ్ల సందీప్, కొత్త మాణిక్యం, చాకలిసేకలు, గొల్ల కుమార్, నాగారం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
సిద్దిపేట
శుక్రవారం | 21 మార్చి 2025 | www.navatelangana.com

చలో రాజ్ భవన్ పోరుబాట

• గజ్వేల్ నుంచి గవర్నర్ గడప వరకు



నవతెలంగాణ-మర్కుక్

చలో రాజ్ భవన్ గజ్వేల్ గల్లీ నుంచి గవర్నర్ గడప దాక పోరు బాట ఫామ్ హౌస్ నేత ప్రజా సొమ్ము మేత మాకొద్దీ కేసీఆర్ అనే నినాదంతో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అధ్వర్యంలో గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి రాజ్ భవన్ వరకు పాదయాత్రను చేపట్టారు. ఐదు రోజులుగా కొనసాగే యాత్రకు కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ అధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ పాములపర్తి మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, పత్తి నర్సింలు యాదవ్, యూత్ కాంగ్రెస్ మండలాద్యక్షులు శ్యాంప్రసాద్ గౌడ్, సిహెచ్ కృష్ణ, నాయకులు జితేందర్ రెడ్డి, సింగం వెంకటేష్, సిహెచ్ .రవి, గుండా శంకర్ గుప్తా, గోవర్ధన్ రెడ్డి, సత్యనారాయణ తదితరులున్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ-మద్దూరు: మండలంలోని రేబర్తి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో రామ్మోహన్, గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలు ఉదయం త్వరగా వచ్చి పనులు పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. ఎండలో తీవ్రత ఉన్నందున ప్రతి ఒక్కరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు నీళ్లలో కలుపుకొని తాగాలని కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీర రాజు, టిఏ వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, తదితరులు ఉన్నారు.

విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-మద్దూరు

విద్యార్థులు పదో తరగతి పరీక్షలు మంచిగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేక మల్లేశం కోరారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, జనగామ టౌన్ అధ్యక్షులు లింగల నర్సింహారెడ్డి, బుచ్చి రెడ్డి, సిద్దులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బూరుగు రాజు, బూరుగు సంజీవులు, మద్దూరు సోషల్ మీడియా ఇంచార్జ్ నీల నవీన్, ఎస్ ఓ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సెంటర్ వసతులను పరిశీలించిన తహసిల్దార్



నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పాఠశా లలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షల వసతుల ను మద్దూరు తహశీల్దార్ ఏజి రహీం గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రానికి వచ్చే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వరదరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

• మ్యాకల కనకయ్య ముదిరాజ్



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన జుట్టు లక్ష్మయ్య (49) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకోన్న బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు, మ్యాకల కనకయ్య ముదిరాజ్ గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట పాములపర్తి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల మహేష్, జుట్టు సుధాకర్, చిన్న బోయిని మురళి కృష్ణ, కొట్టాల మహేష్, తదితరులున్నారు.

23న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-సిద్ధిపేట

నియోజకవర్గ కేంద్రంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 23న రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ఇఫ్తార్ పార్టీ ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అత్తర్ పటేల్, కౌన్సిలర్స్ వజీర్, మోహిజ్, ఇర్షాద్ హుస్సేన్ తదితరులు తెలిపారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ప్రతి సంవత్సరం హరీశ్ రావు ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇస్తారని, అదే విధంగా 23న సాయంత్రం మదీనా ఫంక్షన్ హాల్ పక్కన గల ఈద్గా వద్ద ఇఫ్తార్ విందు ఏర్పాటు కలదని, ఈ కార్యక్రమానికి హరీష్ రావు, మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్ పాల్గొంటారని తెలిపారు. ముస్లిం సోదరులు కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు. ఈ సమావేశంలో అతిక్, సయిద్, బాబ్ జానీ, అహ్మద్, అక్బర్, చాంద్, ఆధాబ్ మోహిజ్, షౌకత్, ఆయాన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఉన్న మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని బీజేపీ జిల్లా కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ విషయంలో బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. హైకోర్టు తీర్పు ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. 18 సంవత్సరాల యువకులకు ప్యాకేజీలు రాలేదని 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ప్యాకేజీలు ఇప్పటికి ఇవ్వలేదన్నారు. ఈ విషయంలో హైకోర్టు జోక్యం చేసుకొని ప్రభుత్వానికి సూచించిన ఇప్పటివరకు అమలు చెయ్యలేదన్నారు. అదేవిధంగా మల్లన్న సాగర్ నిర్వాసితులకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పనలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం గాక కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తుందని ఆయన అన్నారు. అధికారం వచ్చి 15 నెలలు గడుస్తున్నా కనీసం స్మశాన వాటికను కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేయకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. గత ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి ఇంటికి పంపించినట్లు ఆయన గుర్తు చేశారు. ఆ సమస్యలు పట్టకపోతే కాంగ్రెస్ కూడా అదే గతి పడుతుందన్నారు.

ప్రజ్ఞాపూర్ రామాలయంలో గోటి తలంబ్రాల దీక్ష.



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

భద్రాచల రామయ్య కల్యానానికి తెలంగాణ రాష్ట్రం నుంచి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టమని గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ అధ్యక్షులు రామరాజు అన్నారు. గురువారం ప్రజ్ఞాపూర్ గ్రామంలోని రామాలయం వద్దకు భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని గోటితో వడ్లను ఓలిచారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు వారిచే 3 గంటల పాటు రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల పవిత్రత గురించి తెలియజేశారు. భక్తులందరు వడ్లను ఓలిచి అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. తాము చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు భద్రాచలం వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో భక్తులు అర్చన, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి 20శాతం నిధులను కేటాయించాలి



నవతెలంగాణ-మద్దూరు: రాష్ట్ర బడ్జెట్లో విద్యాశాఖకు అదనంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రవేశపెట్టిన రూ.3.04 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బాకీ చంద్ర భాను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని రేబర్తి, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 12 శాతం కేటాయించేవారని తెలిపారు. విద్యా వ్యవస్థను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్లో 20% నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ బాధ్యులు బి.నర్సింలు, జై మల్లేశం, జై సంపత్ కుమార్, ఎండి రఫత్ ఉమార్, పి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆగిపోయిన అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకుల వైఖరేంటి

• పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి



నవతెలంగాణ-సిద్ధిపేట

సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు సిద్దిపేటకు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తే తాము రాజకీయాలు వదలుకోవడానికి సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డిలు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సైతం సిద్దిపేట నియోజకవర్గానికి అనేక నిధులు తీసుకువచ్చి ఎమ్మెల్యే హరీశ్ రావు అభివృద్ధి చేస్తే, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సిద్దిపేటకు బడ్జెట్లో మొండి చేయి చూపడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఏ నియోజకవర్గంపై కూడా కక్ష సాధింపుగా నిధులు నిలిపివేసిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్ నాయకులపై ఏదైనా కక్ష తీర్చుకోవాలని ఉంటే తమపై తీర్చుకోవాలి, కానీ నియోజకవర్గ ప్రజలపై కాదన్నారు. 90 శాతం పని పూర్తి చేసుకున్న మెడికల్ కాలేజీకి మిగిలిన 10 శాతం నిధులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించకపోతే సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో సిద్దిపేటకు మంజూరు అయిన వెటర్నరీ కాలేజీని తరలించకపోవడంతో పాటు నర్సింగ్ కాలేజ్‌కు, శిల్పారామ నిర్మాణానికి నిధులు కేటాయించకపోతే సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు చేతకాని వారిలా చూస్తున్నారు తప్ప సిద్దిపేటకు నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేయడం లేదని ఆరోపించారు. తమకు రాజకీయాలు ముఖ్యం కాదని సిద్దిపేట అభివృద్ధి తమ లక్ష్యమని, సిద్దిపేట అభివృద్ధికి నిధులు తీసుకువస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటామని సవాల్ విసిరారు. ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట నియోజకవర్గంపై కక్ష సాధింపు చర్యలు మానుకొని అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బి ఆర్ఎస్ నాయకులు అత్తర్ పటేల్, మొహిజ్, ఇర్షాద్ హుస్సేన్, సయ్యద్, అతిక్ అహ్మద్, శ్రీనివాస్ రెడ్డి, చాంద్ పాషా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పేరుతో మోసం చేస్తున్న కాంగ్రెస్

• ఎమ్మార్పీఎస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి రాజేందర్



నవతెలంగాణ-నంగునూరు

రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని, తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి దేవులపల్లి ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలు ఎన్నో సంవత్సరాల నుంచి అమలు చేస్తున్నారన్నారు. కార్పొరేషన్లకు నిధులు విడుదల చేయాల్సి ఉండగా అది పక్కన పెట్టి ఇప్పుడు మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో కొత్తగా పథకాన్ని ప్రారంభిస్తున్నామనడం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేయాలంటే రేషన్ కార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. కొత్తగా పెళ్లిళు అయినా నిరుద్యోగ యువత వారి వారి తల్లిదండ్రుల రేషన్ కార్డులో నుంచి పేర్లు తొలగించుకొని కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారని గుర్తు చేశారు. గత కొన్ని నెలల క్రితం ప్రజా పాలన పెట్టి రేషన్ కార్డులు జారీ చేస్తామని చెప్పి ఈ ప్రభుత్వం ఊరిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ముందుగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసి ఆ తర్వాత రాజీవ్ వికాసం పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నర్సింలు, మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, దేవులపల్లి రాము, దేవులపల్లి శ్రీకాంత్, దేవులపల్లి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ధర్మం... న్యాయం గెలిచింది



నవతెలంగాణ-సిద్ధిపేట

పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మాజీ మంత్రి హరీశ్ రావుపై నమోదు అయిన ఫోన్ టాపింగ్ కేసును కోర్టు కొట్టి వేయమని తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని, ధర్మం న్యాయం గెలిచిందని బీఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ఒక నేర చరిత్ర కలిగిన వ్యక్తి చక్రధర గౌడ్ మాజీ మంత్రి హరీశ్ రావుపై మోపిన తప్పుడు కేసును కోర్టు కోట్టి వేయడంతో హరీష్ రావు మచ్చలేని మనిషి అని మరోసారి నిరూపితమైందన్నారు. చక్రధర్ గౌడ్‌ను అడ్డం పెట్టుకొని సీఎంఓ ఆఫీస్ ద్వారా కేసు నమోదు చేయించ గలిగారు కానీ, హరీశ్ రావు నీతి, నిజాయితీ ముందు ఆ కేసు నిలువలేకపోయిందన్నారు. ఇక నుంచి అయినా సీఎం రేవంత్ రెడ్డి హరీశ్ రావుపై అసత్య ఆరోపణలు చేయడం, అక్రమ కేసులు నమోదు చేయించడం మానుకోవాలన్నారు. ఈ కేసులో ప్రభుత్వం జీవో తీసి న్యాయవాదులను ఏర్పాటు చేసి ప్రజా ధనం, సమయం వృధా చేశారన్నారు. తమ పార్టీ నాయకులపై కక్ష సాధింపు చర్యలు మానుకొని ప్రజా పాలనపై ముఖ్యమంత్రి దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు అత్తర్ పటేల్, ఇర్షాద్ హుస్సేన్, మొహిజ్, సయ్యద్, అతిక్, రమేష్, చాంద్ పాషా, శ్రీని వాస్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పై రేవంత్ రెడ్డి వారసులు ఫోన్ టాపింగ్ విషయంలో పంజాగుట్ట పిఎస్‌లో నమోదైన కేసు ఎఫ్ఐఆర్‌ను హైకోర్టు కొట్టి వేయడం చాలా సంతోషకరమని న్యాయం గెలిచిందని ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి అన్నారు. గురువారం హరీష్ రావు ఇంటిలో కలిసి పుష్పగుచ్ఛం అందించారు. నిరాధారమైన ఆరోపణలు చేసి కక్షపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రేవంత్ రెడ్డి వారసులతో అక్రమంగా కేసును బనాయించి హరీష్ రావు ఇమేజ్‌ను డామేజ్ చేయాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చెంపచెల్లుమనే విధంగా హైకోర్టు తీర్పునిచ్చిందన్నారు. ఫోన్ టాపింగ్ కేసును కొట్టివేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజలకిచ్చిన 6 గ్యారంటీలపై ప్రభుత్వం దృష్టి పెట్టి వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. చిల్లర మల్లన రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

ఈటలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాంరెడ్డి







నవతెలంగాణ-మర్కుక్

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం బీజేపీ మర్కుక్ మండలాద్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి ఆద్వర్యంలో బీజేపీ నాయకులు ఈటల రాజేందర్ నివాసంలో కలసి కేక్ కట్ చేసి పుష్పగుచ్చాన్ని అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేశ్ గుప్తా, సుర్వీ కృష్ణామూర్తి, సాయిరెడ్డి శంకర్ రెడ్డి, సంజీవరెడ్డి, రాజు, మహేష్ గౌడ్ , సత్యం, శేఖర్, తదితరులున్నారు.

నవతెలంగాణ -గజ్వేల్

మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదిన సందర్భంగా గజ్వేల్‌కు చెందిన బిజెపి నాయకులు బారు అరవిందు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు నాయకులు ఆనంద్ సాయి గౌడ్, సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆలేటి సుమతి, టౌన్ వాయిస్ ప్రెసిడెంట్ మంతూరి మమత పాల్గొన్నారు.

ఖాతాదారులు ప్రమాద బీమా చేసుకోవాలి

• రిరీజినల్ మేనేజర్ బాలనాగు



నవతెలంగాణ-అక్కన్నపేట

ఖాతాదారులు ప్రమాద బీమా చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ బాలనాగు కోరారు. అక్కన్నపేట మండల కేంద్రంలోని ఖాతాదారులతో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా చేసుకోవాలన్నారు. తద్వారా ఎలాంటి ప్రమాదం జరిగినా మీ కుటుంబానికి తోడుగా ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ తోడు ఉంటుందన్నారు. తద్వారా మీ కుటుంబానికి ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారని చెప్పారు. ఒకవేళ మీరు చనిపోయిన వెయ్యి రూపాయలు లతో చేసుకున్న ఇన్సూరెన్స్‌కు 20 లక్షలుగాను, 20 రూపాయలతో చేసుకున్న ఇన్సూరెన్స్ రెండు లక్షల రూపాయలు వస్తాయన్నారు. ఇటీవల ఇదే మండలానికి చెందిన భూక్య శివలాల్, కరంతోత్ కవిత లు ఒకరు కరెంట్ షాక్ తో మరొకరు రోడ్డు ప్రమాదంలో చనిపోగా వారి కుటుంబాలకు నామిని పేర్ల మీద ఒకరికి 20 లక్షలు మరొకరికి 10 లక్షలు చొప్పున ఆ కుటుంబానికి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ జోష్ణ, అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, క్యాషియర్ శ్రీనివాస్, సాయి కృష్ణ, సుబ్బారావు, బిఎండేవిడ్, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ అధికారులు సమీర్ కుమార్ తదితరులు, పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష వస్తువుల వితరణ



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని మీనాజీపేట్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కీసర వెంకటేష్, మాజీ ఎస్ ఎం సీ చైర్మన్ రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష వస్తువులైన ప్యాడ్,పెన్, ఇతర పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యంగా పదో తరగతి పరీక్షలు రాయాలని కోరారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి మండలంలోనే ప్రథమ స్థానంలో నిలవాలని విద్యార్థులను కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శారదా ప్రసాద్, మల్లికార్జున్, నాగేశ్వర్, గంగయ్య లక్ష్మీ నారాయణ, ఉమాదేశవి, తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలి

• పరీక్షల సమయం, జాగ్రత్తగా చదువుకోవాలి.
• గజ్వేల్ సీఐ బి.సైదా.



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని సోషల్ మీడియా సినిమాలకు అట్రాక్టివ్ అయి జీవితాలు నాశనం చేసుకోవద్దని గజ్వేల్ సీఐ బి.సైదా విద్యార్థులకు సూచించారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని మోడల్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు అంటి డ్రగ్స్, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సీఐ మాట్లాడుతూ ప్రస్తుతం హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాన్నారు. ప్రతి విద్యార్థినిలు ట్రాఫిక్ రూల్స్‌ను తెలుసుకోవాలన్నారు. అంతేకాకుండా అంటి డ్రగ్స్, మహిళల రక్షణకు ఉన్న చట్టాల సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించామన్నారు. సోషల్ మీడియా, సినిమాలకు అట్రాక్టివ్ అయి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. షీటీం యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల పై అవగాహన కల్పించామన్నారు. ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాల పరిణామాల పై విద్యార్థులకు వివరించామన్నారు. . ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ వనీసా, అధ్యాపకులు,గజ్వెల్ షీటీమ్ బృందం శ్రీరాములు -ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య కానిస్టేబుల్ మహేష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి ముప్పై శాతం నిధులను పెంచాలి

• ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్



నవతెలంగాణ-చేర్యాల

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిన 7.51 శాతం నిధులు సరిపోవని, దానిని 30 శాతానికి పెంచాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగానికి ముప్పై శాతం నిధులను పెంచాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలోని గాంధీ సెంటర్ వద్ద బడ్జెట్‌కు సంబంధించిన పేపర్లను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి కేటాయించిన 7.51 శాతం నిధులు సరిపోవని గత ఐదు సంవత్సరాలుగా దాదాపు పెండింగ్ బిల్లులు రూ.8300 కోట్ల లు ఉన్నాయన్నారు. ప్రస్తుతం కేటాయించిన బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం జరిగిందన్నారు. విద్యారంగం అభివృద్ధి కావాలంటే బడ్జెట్‌ను సవరించి విద్యకు బడ్జెట్ పెంచి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, రమేష్, రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధికార పార్టీ నేతల పాదయాత్ర సిగ్గు చేటు



నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ నియోజకవర్గం ఆధికార పార్టీ కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ దళపతి కేసీఆర్‌ను విమర్శిస్తూ పాదయాత్ర చేయడం సిగ్గు చేటని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగదేవపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు అన్నారు. ఆధికార పార్టీలో ఉండి ప్రజల సమస్యలు తీర్చని నాయకులు పాదయాత్రలు చేయడం పనికిమాలిన చర్య అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా గజ్వేల్‌లో నయా పైస పనిచేయకపోయారని, కాంగ్రెస్ నాయకులు చిత్త శుద్ధి ఉంటే ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలపై ప్రేమ ఉంటే బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించి వారికి పూర్తి స్థాయిలో న్యాయం చేయాలన్నారు. బీఆర్ ఎస్ నాయకులను విమర్శిండానికే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆదికార పక్ష నేతలకు గజ్వేల్ అభివృద్ధి కనబడుటలేదా..అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం ప్రవీణ్ యాదవ్ , తదితరులున్నారు .

దాతల సహకారం మార్గదర్శకం కావాలి



నవతెలంగాణ-నంగునూరు

ప్రభుత్వ పాఠశాలలకు ఆర్థిక సహాయం చేసే దాతల సహకారం మార్గదర్శకం కావాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నర్మెట ప్రాథమిక పాఠశాలలో ఇదే గ్రామ వాస్తవ్యులు రాళ్ల బండి వెంకటరమణాచారి పాఠశాలకు మూడు లక్షలు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. వెంకటరమణాచారి హైదరాబాదులో పారిశ్రామికవేత్త గా స్థిరపడ్డారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడాన్ని గమనించి స్వచ్ఛందంగా ప్రహరీ గోడ, గేటు అసంపూర్తిగా మిగిలిపోయిన వంటగదిని రిపేరు చేయడానికి దాదాపు మూడు లక్షలు వెచ్చించి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధి కారి తగిరెడ్డి దేశి రెడ్డి, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రజిత కుమార్ హాజరైనారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎనగందుల మనీష్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి గొప్ప మనసున్న వ్యక్తులు అందించే సహాయంతో ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని, వారికి పాఠశాల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-ములుగు

గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యంని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ములుగులో గురువారం ఎస్సీ కాలనీ పోచమ్మ దేవాలయం వద్ద రూ.7 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చి నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, లేదంటే రాజీనామా చేయాలని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కో ఆప్షన్ మెంబర్ సలీం, నియోజకవర్గ యువజన మాజీ అధ్యక్షులు కృషారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మల శ్రీనివాస్, కడపల నరసింహా రెడ్డి, ప్రభాకర్ గుప్తా, ములుగు మండల యువజన అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, ములుగు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కొండు నర్సింలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహంకాళి, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తుల దాహార్తి తీర్చేందుకు పైప్ లైన్



- నిష్కాంత్ రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మద్దూరు మండలంలోని మర్మముల, గ్రామ ప్రజలకు తాగునీటికి ఇబ్బంది రాకుండా ఉండేందుకు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ఇప్ప నిషికాంత్ రెడ్డి, తన సొంత ఖర్చులతో లక్ష రూపాయల వ్యయంతో గ్రామంలో పల్లె ప్రకృతి వనం నుంచి గ్రామపంచాయతీ ట్యాంకు వరకు పైప్ లైన్ వేసి దాతృత్వం. చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం రైతుబంధు నిధులు లక్ష రూపాయలు తనకు రావడంతో గ్రామంలో ఏదో ఒక అభివృద్ధికి తనకు వచ్చిన లక్ష రూపాయలను వినియోగిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో వచ్చే వేసవి కాలంలో ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చేసేందుకు గ్రామంలోని పల్లె ప్రకృతి వనం నుంచి గ్రామపంచాయతీ వరకు లక్ష రూపాయల వ్యయంతో పైప్ లైన్ బోరు మోటర్ వేసినట్లు ఆయన తెలిపారు. పైప్ లైన్ వేసేందుకు సుమారు ఒక్క లక్ష 30 వేల రూపాయలు ఖర్చయినట్లు ఆయన తెలిపారు గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ప్రజల దాహార్తి తీర్చేందుకు పైపులైను మోటారు అందించిన నిషికాంత్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

తాగునీటి అవసరాలు తీర్చిన పూర్వ విద్యార్థి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండలం ప్రాథమిక పాఠశాల రిమ్మనగూడ నందు గ్రామ వాస్తవ్యుడైన శ్రీ కామేపల్లి హరీష్ కుమారుని పుట్టినరోజు సందర్భంగా తాను చదువుకున్న పాఠశాలకు, విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సుమారు రూ.50 వేల విలువచేసే వాటర్ ప్యూరిఫైయర్‌ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు మాత్రమే అన్ని రకాల సృజనాత్మక నైపుణ్యాలు ఉన్నాయని, వారే ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు. ఊరి విద్యార్థులను అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. విద్యార్థుల మధ్య తన కొడుకు పుట్టినరోజు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం టీచర్లు భద్రమ్మ , సురేష్, నాగరాణి ఏ ఏ పీ సీ చైర్మన్ కృష్ణవేణి ఎస్టీయూ అధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

నవతెలంగాణ-నంగునూరు

నేటి నుంచి జరిగే పదో తరగతి పరీక్షలకు మండలంలో రెండు పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు చేశారు. నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (212), రాజగోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (156) మొత్తం ఈ విద్యా సంవత్సరంలో 368 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు.

ఆత్మవిశ్వాసంతో పదవ తరగతి పరీక్షలు రాయాలి

నవతెలంగాణ- గజ్వేల్



విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాసి విజయం సాధించాలని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు సూచించారు. శుక్రవారం నుండి ప్రారంభం కానున్న సందర్భంగా మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో పరీక్షలలో రాసి మంచి ఫలితాలతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. అలాగే పదవ తరగతి మీ బంగారు భవిష్యత్తుకి పునాది లాంటిదని పరీక్షలు బాగా వ్రాసి మీ తల్లిదండ్రులకు, గ్రామానికి మన జిల్లాకు మీరు చదివిన పాఠశాలకు మంచి పేరు తెచ్చి వారి కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-చేర్యాల




చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలోని ఐదో వార్డులో కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను గురువారం కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు సుర్వ శ్రీకాంత్, సీనియర్ నాయకులు కొమ్ము శంకరయ్య, బూడిద శ్రీనివాస్, పొన్నబోయిన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- మరొకరికి పరిస్థితి విషమం

నవతెలంగాణ-కొండపాక




రోడ్డు ప్రమాదంలో వ్యక్తి చెందిన సంఘటన కుకునూరు పల్లి బస్టాండ్ వద్ద రాజీవ్ రహదారిపై గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. గజ్వేల్ మండలం దిలాల్పూర్ గ్రామానికి చెందిన క్యాసారం బాబు (27) టి ఎస్ 36 సి 8728 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై సిద్దిపేట వైపు నుంచి గజ్వేల్ వెళుతుండగా కుకునూరుపల్లి బస్టాండ్ వద్దకు రాగానే బైక్ అదుపుతప్పి డివైడర్ మధ్యలో ఉన్న వ్యక్తి స్తంభానికి ఢీకొట్టడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనం వెనుక ఉన్న అతని మిత్రుడు బోనాల యాదగిరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన యాదగిరిని చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా అతని పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపారు. విషయం తెలుసుకున్న తొగుట సిఐ లతీఫ్, కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కెసిఆర్ కు కనువిప్పు కలగాలి

- నాచగిరి క్షేత్రంలో డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి ప్రత్యేక పూజలు


నవతెలంగాణ-వర్గల్



స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ గజ్వేల్ ప్రజలకు అందుబాటులోకి రావాలని ప్రార్థిస్తూ గురువారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కేసీఆర్‌కు కనువిప్పు కలిగించాలని ప్రార్థిస్తూ సిద్దిపేట కలెక్టరేట్ నుంచి రాజ్ భవన్ వరకు చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని నాచగిరి దేవుడికి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు.

నీరా తాగి ఐదుగురు అస్వస్థత





నవతెలంగాణ మిరుదొడ్డి

కల్లు (నీరా) తాగి ఐదుగురు అస్తవ్యస్తతకు గురైన సంఘటన మిరుదొడ్డి మండలం చెప్యాల మధిర గ్రామమైన తర్కపల్లిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మంతూరి నరేష్ అనే వ్యక్తి ఈత చెట్టు కల్లు కోసం గడ్డమీద అంజయ్యకు చెప్పారు. నీరాలో మత్తు పదార్థం ఎక్కువగా వేయడంతో నరేష్ కుటుంబీకులు ఆసుపత్రి పాలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మిరుదొడ్డి ఎక్సైజ్ పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని కల్లును స్వాధీనం చేసుకున్నారు. బాధితులను ఆస్పత్రి పంపించడంతోపాటు కల్తీ అయినా నీరాను ల్యాబ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. నరేష్, లక్ష్మితోపాటు వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.


గుంతను తప్పించబోయి ట్రాక్టర్ బోల్తా

- 12 మందికి గాయాలు

నవతెలంగాణ-దుబ్బాక: రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంతల్ని తప్పించే క్రమంలో ట్రాక్టర్ బోల్తా పడిన ఘటన దుబ్బాక మున్సిపల్ పరిధిలోని రేకులకుంట వద్ద గురువారం ఉదయం జరిగింది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన రఘుపతి, తన కుటుంబ సభ్యులు, బంధువులు సుమారు 20 మందితో కలిసి బుధవారం మల్లన్న మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం ఉదయం ఇంటికి తిరుగు ప్రయాణంలో రేకులకుంట వద్ద గుంతలను తప్పించబోయి అదుపుతప్పి పక్కనే ఉన్న వరి పొలాల్లోకి దూసుకెళ్లిన ట్రాక్టర్ బోల్తా కొట్టింది. ఈ ఘటనలో లక్ష్మి కనకయ్యలకు తీవ్ర గాయాలు కాగా.. మరో 10 మందికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని చికిత్స కొరకు దుబ్బాక, మిరుదొడ్డి, భూంపల్లిలకు చెందిన మూడు 108 అంబులెన్స్ వాహనాల్లో సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ గంగరాజు తెలిపారు.

పోలీసుల బెదిరింపులు తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య యత్నం

నవతెలంగాణ-కొండపాక




పోలీసుల బెదిరింపులు తట్టుకోలేక ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన కుకునూరు పల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఇండ్ల శ్రీశైలం ఇంటి పక్కనే ఒక ఇంట్లో ఎలాంటి అనుమతి లేకుండా చర్చి నడిపిస్తున్నారు. చర్చి పాస్టర్ డేవిడ్ రాజ్ అలియాస్ చిలుముల సత్యనారాయణ ఆ చర్చి ప్రహరి గోడ ఇండ్ల శ్రీశైలం అనే వ్యక్తి ఇంటి గోడకు అనుకొని చర్చి ప్రహరి గోడ పెట్టడం చేత వీరిద్దరి మధ్య గొడవ జరిగింది. ఆ చర్చి ఫాదర్ చాలా ఇబ్బంది పెడుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై కుక్కునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస చాలాసార్లు ఫోన్ చేసి బెదిరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అలాగే గురువారం ఇద్దరు పోలీసులను శ్రీశైలం ఇంటికి పంపించి శ్రీశైలంను బెదిరించడంతో తీవ్ర మనస్థాపానికి గురైన శ్రీశైలం పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకున్నాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం మెరుగైన చికిత్స కోసం గజ్వేల్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

ఎలాంటి బెదిరింపులకు పాల్పడలేదు
కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్

పై విషయమై కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్‌ను వివరణ కోరగా ఇంటి ప్రహరీ గోడ నిర్మాణం విషయంలో పాస్టర్ డేవిడ్ రాజు ఫిర్యాదు మేరకు విచారణ మాత్రమే చేశాము. తాను కానీ తన సిబ్బంది కానీ శ్రీశైలంను ఎలాంటి బెదిరింపులకు పాల్పడలేదని ఎస్ఐ తెలిపారు.

పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి

- మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్/కొండపాక

పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవికి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు మూడు నెలల నుంచి ఏడు నెలల వరకు పెండింగ్ ఉండడంతో కార్మికుల కుటుంబాలు అప్పులు చేసి కుటుంబాన్ని పోషించవలసి వస్తుందన్నారు. వేతనాలు రాకపోవడంతో అప్పులు ఇచ్చే వారు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలతో పాటు కనీస వేతనము రూ 26,000 ఇవ్వాలని,మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వం కార్మికులందరికీ జనవరి 2025 నుండి ఒకటవ తారీఖు నుండి 5వ తారీఖు వరకు కార్మికుల అకౌంట్లలో వేతనాలు వేస్తామని చెప్పి మాట మార్చారని వెంటనే అమలు జరపాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు రావలసిన సబ్బులు, నూనెలు,చెప్పులు,దుస్తులు ఇతర పనిముట్లు ఇవ్వడం లేదని అన్నారు.గతంలో గ్రామపంచాయతీ కార్మికులకు ఇన్సూరెన్స్ కట్టించారని మరికొందరిని మరిచారని, కట్టించిన కార్మికుల సమయం కూడా అయిపోయినా తిరిగి కట్టడం లేదన్నారు. వెంటనే ఇన్సూరెన్స్ చేయించాలని కోరారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. డిపిఓ సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యలు తొందరగా పరిష్కారం చేస్తామని ప్రభుత్వంతో కూడినవి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం కాకపోతే మార్చి 25న ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. హైదరాబాదులో జరిగే ధర్నా కార్యక్రమానికి జిల్లా నుండి గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బర్మ కొమురయ్య, తునికి మహేష్, నాయకులు బాబు, ఎం.రాజు,షేక్ షాదుల్లా, తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు సర్వం సిద్ధం



- 79 పరీక్షా కేంద్రాలు..20 మందికి ఒక ఇన్విజిలేటర్
- పరీక్ష రాయనున్న14,138 మంది విద్యార్థులు
- ఐదు నిమిషాల గ్రేస్ టైం

నవతెలంగాణ-సిద్దిపేట

పదవ తరగతి వార్షిక పరీక్షల నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జిల్లాలోని 79 పరీక్షా కేంద్రాల్లో (74 ప్రభుత్వ, 5 ప్రైవేట్ పాఠశాలలు) ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12: 30 వరకు పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లాలో బాలురు 7124, బాలికలు 7000, ప్రైవేట్ గా పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు 14 మంది విద్యార్థులతో కలిపి మొత్తం 14,138 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఏప్రిల్ 3,4న వొకేషనల్ విద్యార్థులు 1,763 మంది పరీక్షలు రాయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులనే ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహించనున్నారు. పరీక్ష కేంద్రాల్లో మంచినీరు, ఫ్యాన్స్, ఫర్నిచర్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల లోకి సెల్ ఫోన్, చేతి గడియారాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని అధికారులు సూచిస్తున్నారు. ఈ సారి ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలు వేరువేరు రోజుల్లో నిర్వహించనున్నారు. ప్రతి పరీక్షకు 24 పేజీలతో కూడిన ఆన్సర్ బుక్ లెట్, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలు 12 పేజీల బుక్ లెట్ ను ఈసారి కొత్తగా విద్యార్థులకు అందిస్తారు. బార్ కోడ్, క్యూఆర్ కోడ్ ఉంటుంది. పరీక్షల నిర్వహణ కోసం 50 కస్టోడియన్, 7గురు రూట్ ఆఫీసర్లు, 79 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 79 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 25 మంది స్టోరేజ్ పాయింట్‌లు, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ ఉండే విధంగా చర్యలు తీసుకొగా, పరీక్షా కేంద్రం వద్ద బీఎన్ ఎస్ 163 సెక్షన్ అమలు చేస్తున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏఎన్ ఎంలను నియమించారు. విద్యార్థులకు హాల్ టికెట్లను ఉపాధ్యాయులు అందించి, ఆల్ ది బెస్ట్ తెలిపారు.

భూమిలేని కూలీలకు రూ.12,000 ఇవ్వాలి

- పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ పనులు చేపట్టాలి.
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్.




నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించలేదని, కూలీలకు ఇచ్చిన వాగ్దానాలు అమలుకు బడ్జెట్లో కేటాయింపులు లేవని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్ అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో అధ్యక్షతన సిద్దిపేటలోని ప్రజాసంఘాల జిల్లా కార్యాలయం కార్మిక కర్షక భవన్లో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పని పట్టణ ప్రాంతాలకు పెట్టడం, 150 రోజుల పని దినాలకు పెంచడం లాంటి మాట బడ్జెట్లో లేదనీ, భూమిలేని కూలీలకు రూ.12,000 ఇవ్వడం, పింఛన్లు రూ.2000 నుంచి 4 వేలకు పెంచడం ప్రస్తావన లేదన్నారు. కవులు రైతులను గుర్తించడం రూ.15 వేలు రైతు భరోసా అమలు లేదనీ, ఇండ్ల స్థలాలు లేని పేదలకు భూమి కొని ఇవ్వడానికి ప్రతిపాదనలుఏమీ లేవన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పారని కానీ అమలు చేసేందుకు మహాలక్ష్మి పథకం ప్రస్తావన లేదన్నారు. ఖర్చు కాకుండా మిగిలిపోయిన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను క్యారీ ఫార్వర్డ్ చేసి ఖర్చు పెట్టే ప్రతిపాదనలు లేవనీ, పెరిగిన ధరలను నియంత్రణ చేయడానికి ప్రత్యేక నిధి ఏర్పాటుగాని ధరల కనుగుణంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల మెస్ చార్జీల పెంపుదల గాని గ్రామీణ పిహెచ్సిల మెరుగుదలకు ప్రత్యేక నిధుల కేటాయింపుగాని బడ్జెట్లో ఎక్కడా లేవన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన మేనిఫెస్టో అమలుకు ప్రస్తుత ప్రతిపాదనలకు ఎలాంటి పొంతనలేదని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయని పక్షంలో పెద్ద ఎత్తున పేదలు, వ్యవసాయ కూలీలు ఉద్యమిస్తారన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శులు మాజీ ఉపసర్పంచ్ గొర్రె శ్రీనివాస్, తాటోజు రవీంద్ర చారి, కొండూరి ఎల్ల స్వామి, నాయకులు ఉల్లంపల్లి సాయిలు, బోయిని మల్లేశం, గజబింకార్ బాలకృష్ణ, కనకవ్వ, మలకని ఎల్లయ్య, గుండ్ర రవీందర్, కనకయ్య రాజు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలన చేతకాక కేసీఆర్‌పై విమర్శలా

- రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు దేవి రవీందర్

నవతెలంగాణ-కొండపాక



బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారాన్ని అనుభవించిన కొంతమంది నాయకులు ఈ రోజు కేసీఆర్‌ను విమర్శించడం అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు దేవి రవీందర్ అన్నారు గురువారం రోజున కుకునూరు పల్లిలో విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గాన్ని ,తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ గజ్వేల్‌కు మంజూరు చేసిన రూ.180 కోట్ల రూపాయల పనులను రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నియోజకవర్గానికి ఒక రూపాయి తీసు కువచ్చిన దాఖలాలు లేవన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ఈ రెం డు పార్టీలు గజ్వేల్ నియోజకవర్గంలో కుమ్మక్కై, బిఆర్ఎస్ పార్టీని ఎదుర్కోలేక కేసీఆర్‌పై విమర్శలు చేయడం తప్ప నియోజకవర్గానికి చేసిందేమి లేదన్నారు. తాగునీటికి సాగునీటికి నీళ్ల లేక ప్రజలు అల్లాడుతుంటే పట్టించుకోవడం లేదన్నారు.

పెండింగ్ కాలువ పనులను వెంటనే పూర్తి చేయాలి

- గజ్వేల్ బీఆర్ఎస్ ఇంచార్జి ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-జగదేవపూర్

పెండింగ్ కాలువ పనులను వెంటనే పూర్తి చేయాలని గజ్వేల్ బీఆర్ఎస్ ఇంచార్జి ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. జగదేవపూర్ మండలంలో గురువారం బిఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి ప్రతాప్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి కాలువ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోని కెసిఆర్ ప్రభుత్వం కొండ పోచమ్మ సాగర్ నుంచి మునిగడప చెరువు వరకు కాల్వపములను 99 శాతం పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. కేవలం ఒక్క శాతం పనులంటే రెండు ప్యాచెస్ పనులు పెండింగ్లో ఉన్నాయన్నారు. 40 నుండి 50 గజాలు బ్రిడ్జి కట్టి కెనాల్ ను పూర్తి చేస్తే మునిగడప చెరువులకు నీళు వచ్చి నిండుతదన్నారు. మునిగడప చెరువు నింపుతే గొల్లపల్లి, మాందాపూర్, దౌలాపూర్, బస్వాపూర్, తిమ్మాపూర్ ,చాట్లపల్లి, వట్టిపల్లి 10 నుండి 15 గ్రామాల చెరువులను నింపి ఈ ప్రాంత రైతాంగానికి సాగు నీరును అందించ వచ్చన్నారు. చెరువులను నింపడం వలన భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించి రైతుల పొలాలను ఎండబెడుతుందన్నారు. ఇరిగేషన్ ఈఎంసి, ఎస్. సి, మరియు డి. ఈ కి సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న, ఫోన్ చేసిన, వినతి పత్రాలు అందజేసిన స్పందించడం లేదని తెలిపారు. రైతులకు మాత్రం సాగునీరు వదలడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అలేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, బిఆరెస్ పార్టీ మండల అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి


నవతెలంగాణ-చేర్యాల



రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను కోరినట్లు మాజీ ఎమ్మెల్యే నాగపురి రాజలింగం గౌడ్, ఆయన తనయుడు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ తెలిపారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదం పొందడంలో కీలక పాత్ర పోషించిన సీఎం రేవంత్ రెడ్డికి, తన వంతు తీవ్రంగా కృషి చేసిన పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో గురువారం మాజీ ఎమ్మెల్యే నాగపురి రాజలింగం గౌడ్, ఆయన తనయుడు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ ప్రత్యేక అభినందనలు తెలిపినట్లు పేర్కొన్నారు.

సిద్దిపేటలో పారె నీళ్లు కాళేశ్వరం నీళ్లు కాదు మానేరు నీళ్లు

- కాంగ్రెస్ వస్తే నీళ్ళే రావన్న హరీశ్ రావు మేము తెచ్చామనడం సిగ్గు చేటు
- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నవతెలంగాణ-నంగునూరు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సాగు నీళ్ళు రావన్న హరీశ్ రావు ఇప్పుడు నీళ్ల మేమే తెచ్చామనడం సిగ్గు చేటని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి విమర్శించారు. గురువారం మండలంలోని అంక్షాపూర్ గ్రామంలో రూ.15 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సారి కాళేశ్వరం నీళ్లని తప్పుడు ప్రచారం చేస్తున్న హరీశ్ రావు అవి మానేరు నీళ్లు అని మేము నిరూపిస్తే రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. అలాగే నబి చెరువు నిండి అలుగు పారుతున్న సందర్భంగా జలహారతి పూజలు చేశారు. ఇదే నబి చెరువు ద్వారా నంగునూరు గ్రామం లోని పెద్ద చెరువు, మైసమ్మ చెరువు, చింతల చెరువు, చౌడు చెరువులు నిండి రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. సిద్దిపేటలో పారె నీళ్లు కాళేశ్వరం నీళు కాదని, మానేరు నీళ్లు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సాగు నీళ్ల రావని తప్పుడు ప్రచారం చేసిన హరీశ్ రావు ఇప్పుడు కాలువల దగ్గర సెల్ఫీ ఫోటోలు దిగడం, పూజలు చేయడం సిగ్గుమాలిన తనమ న్నారు. నీళ్ళే లేని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు వచ్చాయని ఇంకా అబద్దాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిసున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, చెలికాని యాదగిరి, ముస్త్యాల యాదగిరి,విక్రమ్ రెడ్డి, అనరాజు నాగరాజు,భూసి రెడ్డి వెంకట్ రెడ్డి,జంగిటి శ్రీనివాస్, గౌరబోయిన సంపత్ కుమార్, రమేశ్, జైపాల్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు ప్రజల సమస్యలు పట్టవా

- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి ,
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి






నవతెలంగాణ-కొండపాక/సిద్దిపేట కలెక్టరేట్

ప్రజల ఓట్లతో గెలిచి లక్షలాది రూపాయల పొందుతున్న కేసీఆర్‌కు ప్రజల సమస్యలు పట్టవా అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి , గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కొండపాక మండలం దుద్దెడ శివారులోని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి హైదరాబాద్ రాజభవన్ వరకు సాగే పాద యాత్ర గురువారం ప్రారంభమైంది. ముందుగా కలెక్టర్ కార్యాల యంలో వినతిపత్రం అందజేసి పాదయాత్రను ప్రారం భించారు. ఈ సందర్భంగా అంక్ష రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే అని గుర్తు చేయడం కోసం రాజ్ భవన్ వరకు పాదయాత్రను చేపట్టినట్టు తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించ డంలో కెసిఆర్ పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫామ్ హౌస్‌లో ఉంటూ గజ్వేల్ ప్రజల సమస్యలను పట్టిం చుకోవడం లేదన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు గజ్వేల్ ప్రజలకు అందుతున్నాయి కానీ ఎమ్మెల్యే అనే వ్యక్తి ప్రజల బాధలను బాగోగులను తెలుసుకునేలా ఉండాలన్నారు. గజ్వేల్‌కు ఎమ్మెల్యే ఉన్నాడా లేదా అన్నట్టుగా ఉందని ప్రజల సమస్యలను ప్రజల బాధలను అసెంబ్లీలో కేసీఆర్ తెలపాలన్నారు. ఇకనైనా కేసీఆర్ ప్రజలకు అందుబాటులోకి రావాలని అసెంబ్లీకి వెళ్లాలని గజ్వేల్ ప్రజల సమస్యలపై మాట్లాడాలని పరిష్కారం చేయాలనీ డిమాండ్ చేశారు. గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ కనబడటం లేదంటూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేరంటు ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలనీ ముందుగా సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. పాదయాత్రలో కాంగ్రెస్ నాయ కులు భూంరెడ్డి ఎలక్షన్ రెడ్డి ప్రణవి గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని పలువురు నాయకులు పాల్గొన్నారు.

చదువులో పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

- కలెక్టర్ మను చౌదరి





నవతెలంగాణ-కోహెడ

విద్యార్థులు చదువులో పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. మండల కేంద్రంతో పాటు మండ లంలోని శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలలో గురువారం నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ల ను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఒక్కో పాఠశాలలో రూ.20 లక్షల విలువచెసే 17 కంప్యూ టర్‌లు, టెలివిజన్ ఏర్పాటు చేసిన ట్లు తెలిపారు. విద్యార్థులు ప్రస్తుత సమాజంలో అర్టిఫిషల్ ఇంటలిజెన్సీ వంటి వాటితో పోటీ పడే విధంగా తయా రవ్వాలన్నారు. విద్యా ర్థులు టెక్నా లజీని అందిపుచ్చు కోవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ఐజీ, సెల్ఫ్‌ఫోర్స్ నిర్మాణ్ సంస్థ వారిని సంప్రదించి కంప్యూటర్‌ల్యాబ్‌లను ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థులు తమ సందేహాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసు కోవాలన్నారు. తాను సైతం గవర్నమెంట్ ఇంజనీరింగ్ కాలేజీలోనే చదివానని గుర్తు చేస్తూ, ఏపీజే అబ్దుల్ కలాం రాసిన వింగ్స్ ఆఫ్ ఫైర్ అనే పుస్తకాన్ని మీరు చదవాలని, అందు లో కలలు ఏ విధంగా కనాలో, వాటి ని ఏ విధంగా సాధించుకోవాలో చా లా చక్కగా వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, టీ-ఎస్ఐజీ డైరెక్టర్ అర్చన సురేష్, సేల్స్ ఫోర్స్ ముఖ్య అధికారిణి కిరణ్మాయి, నిర్మాణ్ సంస్థ ప్రతినిధి మాధురి కనకాల, ఆర్డీవో రామ్మూర్తి, తహశీల్దార్ సురేఖ, ఎంపీడీవో కృష్ణయ్య, సెక్టోరియల్ అధికారి రామస్వామి, మండల విద్యాధికారి ఆర్.పద్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సరళ, ఎండీ.మహమూద్, ఏపీసీ చైర్మన్ సిరికొండ శ్యామల, ఉపాధ్యాయులు కన్యాకుమారి, వేణుగోపాల్, ఎల్.జగదీశ్వర్, ఆర్.జగదీశ్వర్, శ్రీనివాస్, నగేష్, ఓదేలు, లక్ష్మీ కరుణశ్రీ, పద్మ, రవీందర్, రమేష్, శారద, గణేష్, మల్లేశం, రమ్య, షబానా, కనకయ్య, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ రాణి, రాజేశం, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ భోదనను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. గురువారం అక్కన్నపేట మండలం అంతకపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ కంప్యూటర్ లాబరేటరీను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ భోదన కోసం రూ.50 లక్షలతో అంతకపేట, శనిగరం, కోహెడ, జిల్లా పరిషత్ పాఠశాలలలో లాబరేటరీని ఏర్పాటు చేసేందుకు సహకరించిన టిఎస్ ఐజీ డైరెక్టర్ అర్చన సురేష్, సేల్స్ ఫోర్సెస్ సంస్థ ప్రతినిధి కిరణ్మై, నిర్మాన్ ఎన్జీఓ ప్రతినిధి మధురీ కనకాలకు ధన్యవాదాలు తెలిపి నాణ్యతలో రాజీపడకుండా నాణ్యతగా నిర్మాన్ సంస్థ ల్యాబ్‌లను ఏర్పాటు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, అక్కన్నపేట తహసీల్దార్, ప్లానింగ్ అండ్ ఎంఐఎస్ కోఆర్డినేటర్ రామస్వామి, మండల విద్యాధికారి గుగులోత్ రంగనాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుడి పరిసర ప్రాంతంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం



నవతెలంగాణ-జగదేవపూర్: మండల పరిధిలోని కొండపోచమ్మ గుడికి దగ్గరలో రోడ్డు పక్కన ఒక చిన్న గుడారంలో ఒక గుర్తు తెలియని మహిళ (60) మృతదేహం ఉందని పోలీసులు తెలిపారు. గత ఐదు నెలల క్రితం హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడే రోజు భిక్షాటన చేస్తూ అదే గుడారంలో నివసిస్తూ ఉండేదని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు ఆమెకు ఆహారం అందించడానికి వెళ్లగా ఆమె చనిపోయినట్లు గ్రామస్తులు గమనించారు. వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు సమాచారమందిం చగా, వారు అక్కడికి చేరుకొని విచారణ జరిపారు. ఎటువంటి వివరాలు లభించలేదు. మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. పంచాయతీ కార్యదర్శి గిర్నేపల్లి ప్రశాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. వివరాలు ఎవరికైనా తెలిస్తే జగదేవపూర్ పోలీస్ వారిని సంప్రదించాలని ఎస్సై చంద్రమోహన్

పార్టీ కోసం కష్టపడితే పదవులు అవే వస్తాయి

డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, ఎవరికి ఏ పదవి ఇవ్వాలో అధిష్టానానికి తెలుసని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు. జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన సాధుల ఆత్మ రాములును జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఘజమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ రాములు కాంగ్రెస్ పార్టీలో లో క్రియాశీలకంగా పనిచేస్తూ, గతంలో ఎన్ ఎస్ యు ఐ ,యూత్ కాంగ్రెస్ ,కాంగ్రెస్ పార్టీలో పనిచేసిరని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులూ సాయిబాబా, కొమ్ము ఎల్లయ్య, మందపల్లి సంపత్, కోరిమి రాజు, కల్లూరి నర్సయ్య, పొన్నాల రాజు, సాధుల పవన్, చెరియల రామకృష్ణ, కనకయ్య , గౌస్ ,కురాటి రాజాం తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ పిచ్చుకల దినోత్సవం



నవతెలంగాణ - సిద్ధిపేట

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ పిచ్చుకలు చిన్న పక్షులు అయినప్పటికీ చిన్న చిన్న క్రిమి కీటకాలను బక్షిస్తూ పంటలు రక్షించడంలో ఈ చిన్ని ప్రాణి తోడ్పాటు అందిస్తుందని అన్నారు. అలాంటి చిన్ని ప్రాణిని రక్షించుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శ్వేత పి పి టి ప్రజెంటేషన్ ద్వారా పిచ్చుకల గురించి వివరిస్తూ, అది అంతరించిపోవడానికి గల కారణాలను, వాటిని రక్షించుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి శ్యామ్, డాక్టర్ స్రవంతి, కిషోర్, హరి ప్రసాద్, డాక్టర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నాచారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండోవ రోజున ధ్వజారోహణం, నీరాజనం, మంత్ర పుష్పం, శ్రీ సూక్త పారాయణం, లక్ష పుష్పఅర్చన, కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ క్షేత్రం పీఠాధిపతి మాధవనంద సరస్వతి, స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, సిద్దిపేట జిల్లా కోర్టు జడ్జి సాయి రమాదేవి, పలువురు నాయకులు, భక్తులు స్వామి వారి సేవలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని ఆలయ కార్యనిర్వాహక అధికారి విశ్వనాథ శర్మ తెలిపారు


యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్ల పంపిణీ



నవతెలంగాణ-సిద్ధిపేట

బడ్జెట్లో అధికంగా విద్యారంగానికి నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ బుస్స వంశీ, సెక్రటరీ ఎర్రబోలు రాజా రెడ్డిలు తెలిపారు. గురువారం విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం పట్ల నిబద్ధతతో కూడిన ప్రజాబడ్జెట్ అని, ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుంటూ సుసంపన్నత, సమగ్రత, మరియు స్థిరమైన అభివృద్ధితో కూడిన తెలంగాణను ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి పెద్దపీట



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ ప్రభుత్వం విద్య శాఖకు 23,108 కోట్లు ప్రవేశ పెట్టిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా గ్రంథాలయంలో ఎస్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మినిస్టర్ కొండ సురేఖ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ నాయకులు అజ్మత్ , రాకేష్ లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య రంగానికి పెద్ద పీట వేయడం చాలా సంతోషకరమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనేదే తెలంగాణ ప్రభుత్వం ధ్యేయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి ప్రతాప్, రాజిరెడ్డి, వంశీ, స్రవంతి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శికి కళ్యాణ ఆహ్వానం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఈనెల 23 ఆదివారం పొట్లపల్లిలో జరిగే శ్రీ శ్రీ శ్రీ కేతకి మేడల దేవి మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి రావాలని గురువారం పొట్లపల్లి ఆలయ అభివృద్ధి కమిటీ సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద పవన్ గౌడ్ ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-దౌల్తాబాద్/రాయపోల్

దౌల్తాబాద్ మండలంలో 10 వ తరగతి పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని దౌల్తాబాద్, రాయపోల్ ఎంఈఓలు గజ్జల కనకరాజు, సత్యనారాయణ రెడ్డిలు పేర్కొన్నారు. దౌల్తాబాద్ మండలంలోని పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని సంబంధిత పరీక్షా కేంద్రాల అధికారులకు, ఇన్విజిలేటర్లకు సూచించడం జరిగిందన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ వారు పర్యవేక్షణ చేపట్టనున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు పూర్తి చేయడానికి సన్నదం చేయడం జరిగిందన్నారు.

హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా బనాయించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు క్లీన్ చిట్ ఇచ్చి హైకోర్టు కేసు కొట్టి వేయడం ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు.గురువారం హరీష్ రావుకి హైకోర్టు తీర్పు అనుకూలంగా రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీల మీద దృష్టి పెట్టలన్నారు. వాటిని అమలు చేయాలని లేని పక్షంలో ప్రజల పక్షాన ఎంతటి పోరాటానికైనా తాము సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాల రమేష్ గౌడ్,అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.


పది పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్



నవతెలంగాణ- సిద్ధిపేట

మార్చి 21 నుండి ఏప్రిల్ 2 వరకు జరగబోయే పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరికీ శ్రీ వాణి స్కూల్ డైరెక్టర్ సి. హెచ్. సత్యం హృదయపూర్వకంగా ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హడావిడి, భయం, ఆందోళన, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా, ధైర్యంగా పరీక్షలు రాయాలని, పరీక్ష సమయం ఉదయం 9:30 నుండి 12:30 వరకు ఉంటుందని, కనీసం 30 నిమిషాలు ముందే పరీక్ష హాల్లో చేరుకోని, ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్ష రాయాలన్నారు.

ఎంపీ ఈటెలకు జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ జగదేవపూర్

సిద్దిపేట జిల్లా బిజెపై ఎం ఉపాధ్యక్షుడు గుర్రం శ్రీధర్ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌ను మర్యాద పూర్వకంగా గురువారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నిరుపేదలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-సిద్ధిపేట

వైశ్య భవన్ లో నల్ల నాగరాజం ఆర్థిక సహాయంతో పదిమంది నిరుపేదలకు 300 చొప్పున ఆర్థిక సహాయం అందించినట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 80 రోజులు నుండి ఇప్పటివరకు 60 ప్రోగ్రామ్స్ చేయడం, అన్ని కుల మతాల అతీతంగా సేవ చేయడం సంతోషకర విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ చింత రాజేంద్రప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు మురం శెట్టి కుమార్, కార్యదర్శి చిగుళ్లపల్లి సత్యనారాయణ, వనిత క్లబ్ అధ్యక్షురాలు చిగుళ్లపల్లి మంజుల, పెద్ది శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన యూత్ పార్లమెంట్ ఫెస్టివల్

నవతెలంగాణ - సిద్దిపేట

వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసుల, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వికసిత యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ రెండు రోజుల పాటు జరగనున్నాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నెహ్రూ యువ కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ మరియు నోడల్ ఆఫీసర్ డాక్టర్ జి సునీత సభ అధ్యక్షత వహించగా, మల్లన్న సాగర్ డిప్యూటీ ఇంజనీర్ సిహెచ్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఎన్. వై. కె. సిద్దిపేట జిల్లా యువజన అధికారి ఏం. రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో సిద్దిపేట జిల్లాను నోడల్ జిల్లాగా ఎంపిక చేశారు. ఈ జిల్లా పరిధిలోకి సిద్దిపేట, మేడ్చల్ మల్కాజిగిరి, జనగామ జిల్లాల నుండి 150 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' అనే అంశం



పైన విద్యార్థులు తమ భావాలను వ్యక్తం చేయనున్నారు. వీరి నుండి పది మందిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపిస్తారు. విద్యార్థుల్ని స్క్రీనింగ్ చేయడానికి వివిధ రంగాలలో నిష్ణాతులైన న్యాయ నిర్ణేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కోర్డినేటర్ డా. ఎం. శ్రద్దానందం, పరీక్షల మీయంత్రణ అధికారి డా. జి.సుదర్శనం, ఐ క్యూ ఏ. సి కొర్డినేటర్ మధుసూదన్, ఎన్. ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు, సామజిక శాస్త్రాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-తొగుట

మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటం వల్లనే కుల గణన బిల్లు అసెంబ్లీలో చట్టబద్ధత చేశారని మం డల పరిధిలోనీ వెంకట్రావుపేట గ్రామంలో ఎమ్మా ర్పీఎస్ నాయకులు అన్నారు. గురువారం ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం రాత్రి వెంక టరావుపేటలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపా కాయలు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఈదుగల్ల స్వామి, పులిగారి గణే ష్ ,భాస్కర్, నర్సింలు, ఈదుగల్ల కరుణాకర్, శ్రీని వాస్, జంగపల్లి ఆంజనేయులు, స్వామీ, శ్రీకాంత్, అనిల్, స్వామీ, చింటూ, కుమార్, నాగరాజ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-మద్దూరు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ దూల్మిట్ట మండల ఇంచార్జ్ సీనియర్ నాయకులు సుందరగిరి భాస్కర్, ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో పోరాటం చేశారని ఆయన పోరాట ఫలితంగానే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆయన తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరులైన అమరవీరులకు ఎస్సీ వర్గీకరణ అవడం వారికి నిజమైన నివాళులు అర్పించడమే అవుతుందని ఆయన తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం మద్దతు తెలిపిన ప్రతి ఒక్క రాజకీయ పార్టీలకు కుల సంఘాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యాలకు ప్రతీక రంజాన్

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే సునీత రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

మతసామరస్యలకు ప్రతీక రంజాన్ పండగని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం నర్సాపూర్ పట్టణంలోని షాది ఖానాలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా ముస్లిం మత పెద్ద వారి ఆచారం ప్రకారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలను ఉద్దేశించి ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ ముస్లింలపై ఉన్న అభిమానంతో గత 27 సంవత్సరాలుగా రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని ముస్లింలకు ఎటువంటి సమస్యలు వచ్చిన తను అండగా నిలుస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ లేబర్



వెల్ఫేర్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్. మాజీ మున్సిపాల్ చైర్మన్ అశోక్ గౌడ్, మాజీ జడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నైముద్దీన్, మాజీ ఎంపీపీలు హరికృష్ణ , నర్సింలు, మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ రావు, నాయకులు సంతోష్ రెడ్డి, శశిధర్ రెడ్డి, సారా రామ గౌడ్, సూరారం నరసింహులు, నాయకులు శేఖర్, పంబల బిక్షపతి, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.


బడ్జెట్లో 56 శాతం జనాభా ఉన్న బీసీలకు అరకొర నిధులు

నవతెలంగాణ-సిద్దిపేట



56 శాతం ఉన్న బీసీలకు మాత్రం 11,405 కోట్లు మాత్రమే కేటాయించడం పట్ల బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి భోగి శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ జనాభా ఉన్న బీసీలు 2 కోట్ల పైన జనాభా ఉంటే 11405 వేల కోట్లు కేటాయిస్తే ఏ మూలకు సరిపోతాయో బిసి మంత్రులు, ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. ఇదెక్కడి న్యాయంమో బీసీలు ఇప్పటికైనా కళ్ళు తెరవాలని, బీసీలు ముఖ్యమంత్రి , మంత్రులు అయితే తప్ప బీసీల చేతికి రాజ్యాధికారం వస్తే తప్ప బీసీలకు న్యాయం జరగదని అన్నారు. ఆ దిశగా బీసీలందరూ సంఘటితమై బిసి కులాలకు అతీతంగా ఒకే జెండా, బీసీ కులం జెండా పట్టుకొని ప్రభుత్వంపై పోరాటం ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వెంటనే బీసీలకు బడ్జెట్లో మేమెంతో మాకు బడ్జెట్ అంత కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

లైఫ్ స్కిల్స్‌పై అవగాహన



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల గజ్వేల్ నందు" ఇంపాక్ట్ లైఫ్ స్కిల్స్ టు యంగ్ ఉమెన్" అనే అంశంపై రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు. మార్చ్ 18, 19న కళాశాల ఐక్యూ ఏసీ తరుణ బాంధవ్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అబ్రహం అధ్యక్షత వహించారు.ఇందులో భాగంగా 210 మంది విద్యార్థినులు ఎన్రోల్ చేసుకున్నారు.ప్రస్తుత సమాజంలో యువత ఎలా ఉండాలి, మానవ విలువలు ఏ విధంగా ఉండాలో ఏ విధంగా సమయస్ఫూర్తితో మెలగాలో "తరుణి బాంధవ్య అకాడమీ"బాధ్యులు పి.రఘువీర్, రిటైర్డ్ ఐఎఫ్ఎస్సి, డాక్టర్ మమత రఘువీర్ మేడం,తరుణీ ఫౌండర్ అకాడమిక్, ప్రాక్ష ట్రైనర్ రిసోర్స్ పర్సన్ డాక్టర్ మధు బాల ఈ ముగ్గురు రెండు రోజుల వర్క్ షాప్ లో విద్యార్థులను ఉద్దేశించి అవగాహన కల్పించారు. రఘువీరు మాట్లాడుతూ విద్యార్థినుల్లో ఎలా ఒత్తిడిని తగ్గించుకోవాలో ఏవిధంగా సమాజంలో ముందుకు , వెళ్లాలో వివరించారు.డాక్టర్ మమత మానవతా విలువలు సమాన బాంధవ్యాలు తీరుతెన్నుల గురించి వివరించారు .ఈ వర్క్ షాప్ విద్యార్థుల్లో ఎంతో విలువైన సమాచారాన్ని ముందుకు తీసుకెళ్లే అవకాశాలను కల్పించినందుకు ఆనందం వ్యక్తపరుస్తున్నాం.డాక్టర్ శ్రీబాలా యువతలో సానుకూల దృక్పథంతో ఎలా మెలగాలో ప్రతి విషయాన్ని పాజిటివ్గా తీసుకునే విషయాలను సమస్యను చూసే తీరును వివరించారు. ఈ సమావేశానికి ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ ఎం.ఎం.లక్ష్మి , వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీలత అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ జయరాజు , డాక్టర్ ఏ. బాలచంద్రం , డబ్ల్యూ.ఈ.సి .కో-ఆర్డినేటర్ డాక్టర్ సుజాత కళాశాల విద్యార్థినిలు అధ్యాపక బృందం పాల్గొని విజయవంతం చేశారు.

ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు

నవతెలంగాణ - సిద్ధిపేట



ఇంటర్మీడియట్ జనరల్ కోర్సుల విద్యార్థులకు వార్షిక పరీక్షలు ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా 43 పరీక్ష కేంద్రాల్లో కొనసాగిన పరీక్షలు ముగియడంతో విద్యార్థిని, విద్యార్థులు సరదాగా గడుపుతూ మిత్రులకు వీడ్కోలు చెప్పుకున్నారు. గురువారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 8711 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 265 మంది విద్యార్థులు గైరాజర్ అయ్యారు. 8446 మంది విద్యార్థులతో 97 శాతం పరీక్షకు హాజరయ్యారు. జగదేవ్ పూర్ పరీక్షా కేంద్రంలో ఓ విద్యార్థి కాపీయింగ్ పాల్పడుతూ పట్టు పడటంతో అధికారులు విద్యార్థిని డి బార్ చేశారు. కాగా పరీక్షలు ప్రారంభమైన నుంచి ముగిసే వరకు జిల్లా వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 13 మంది విద్యార్థులు డిబార్ కావడం మినహా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా పరీక్షల కన్వీనర్, జిల్లా ఇంటర్ విద్యాధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షలు విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన సిఎస్ లు, డిఓ లు, స్క్వాడ్ సభ్యులు హెచ్ పీ సీ, డిఈసి సభ్యులు, కస్టోడియన్ లతో పాటు పోలీస్, పోస్ట్ ఆఫీస్, రెవిన్యూ, ఆర్టీసీ తదితర విభాగాల అధికారులు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం పిసిసి రాష్ట్ర కార్యదర్శి నరసపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ బీసీల హక్కులకు కాంగ్రెస్ మద్దతు తెలుపుతూ అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ ఆమోదించడం బీసీలకు లభించిన చారిత్రాత్మక విజయన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టడం మాల, మాదిగ సోదరులకు న్యాయం చేసే సహోసపేత నిర్ణయం తీసుకోవడం గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు యువజన నాయకులు, బీసీ ఎస్సీ సంఘాల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, నరసింహారెడ్డి, ఫిషర్మేన్ రాష్ట్ర కార్యదర్శి తలారి మల్లేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు హౌస్‌లో మల్లేష్ నంబూద్రి గుప్తా తదితరులు ఉన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థల పరిశీలన

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరైనందున మెదక్ జిల్లా డి ఎం హెచ్ఓ డాక్టర్ శ్రీరామ్ ఆధ్వర్యంలో స్థలాన్ని పరిశీలించారు. హైవే రోడ్డుకు ప్రక్కనే ఉన్నందున స్థలం అనుకూలంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ స్థలాన్ని వెంటనే రెవిన్యూ అధికారులు సర్వే చేయించి వైద్య శాఖకు అప్పగించినట్లయితే వెంటనే ఆసుపత్రిని కట్టిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి, మహేందర్, మారుతి, నజీరుద్దీన్ అజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు సర్వం సిద్ధం.

నవతెలంగాణ-శివ్వంపేట

శివ్వంపేట మండలంలో పదవ తరగతి విద్యార్థుల కొరకు నాలుగు పరీక్ష కేంద్రాలను కేటాయించడం జరిగినదని ఎంఈఓ బుచ్చ నాయక్ అన్నారు. శివ్వంపేట, చెంది,దొంతి, గోమారం జిల్లా పరిషత్ పాఠశాలలలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలు రాసే మొత్తం విద్యార్థులు 514 ప్రభుత్వ విద్యార్థులు, 10 మంది ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు హాజరవుతున్నారు. ఇందులో(బాలురు 262 బాలికలు 252 కలరు) ప్రైవేట్ విద్యార్థులు 10 మంది బాలురు హాజరవుతున్నారు పరీక్షకు హాజరై విద్యార్థులు పరీక్షా సెంటర్ కి ఒక గంట ముందు చేరేటట్టు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు తగు చర్యలు తీసుకోవాలని ఎంఈఓ సూచించారు. పరీక్ష కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎంఈఓ బుచ్చ నాయక్ తెలిపారు.

ప్రశ్నించే గొంతుకను అణిచివేయలనుకోవడం తగదు

నవతెలంగాణ-శివ్వంపేట:

ప్రజల కొరకు ఉద్యమాలు పోరాటాలు చేసిన ఉద్యమ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావును అక్రమంగా అణిచివేయాలని చూస్తే ప్రభుత్వానికి హైకోరు ఇచ్చిన్ద తీర్పు చెంపపెట్టులాంటిదని మాజీ జడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్ అన్నారు. ప్రజల కొరకు నిరంతరం పోరాడే నాయకుడిని అణిచివేయలనే కపట బుద్ధిని న్యాయస్థానం చీవాట్లు పెట్టిందన్నారు. ఉద్యమకారుడు ప్రజా నాయకుడు హరీష్ రావు ఎంత అణిచివేయాలని చూస్తే, ఆయన అంత ఎత్తుకు ఎదుగుతారు తప్పు, ప్రజల కోసం పోరాటం చేయడంలో రాజీ పడరన్నారు.

ఇంటర్ పరీక్ష చివరి రోజు ఇంటర్ బోర్డు అధికారులు తనిఖీ

నవతెలంగాణ-నార్సింగి

తెలంగాణలో జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు గురువారంతో ముగిశాయి. బుధవారం ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు చివరి పరీక్ష జరగగా, పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఉత్సాహంగా ఇంటి బాట పట్టారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష చివరి రోజున ఇంటర్ బోర్డు అధికారులు సందర్శించి తనిఖీ నిర్వహించారు. పరీక్షలు రాసిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. నరేందర్ శుభాకాంక్షలు తెలుపుతూ, గత ఏడాది జిల్లాలో రెండో స్థానంలో నిలిచిన తమ కళాశాల ఈ ఏడు ఖచ్చితంగా మంచి ఫలితాన్ని రాబట్టి తొలి స్థానాన్ని కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి తమ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తమ కళాశాల పేరు ప్రఖ్యాతలు అందివ్వాలని కోరారు. అనంతరం పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా సాగడానికి సహకరించిన కళాశాల చీఫ్ సూపర్‌ఇండెంట్ నర్సింహులు, డిపార్ట్మెంటల్ అధికారి వెంకటేశం, పరీక్షలలో భాగస్వాములైన కళాశాల బోధనా బోధనేతర సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు

పరీక్షల చీఫ్ సూపర్డెంట్ సాంబయ్య

నవతెలంగాణ-వెల్దుర్తి : పదో తరగతి పరీక్షల కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షల చీఫ్ సూపర్డెంట్ సాంబయ్య తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు హాల్ టికెట్ నెంబర్లను వేయడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా రెండు సెంటర్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూరు నందు 159 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి నందు 257 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. విద్యుత్ సౌకర్యం ఫ్యాన్లు టాయిలెట్స్ మంచినీటి సౌకర్యం ప్రథమ చికిత్స కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష రాసే సెంటర్కు 800 మీటర్ల వరకు 144 సెక్షన్ ఉంటుందని ఎస్ఐ రాజు తెలిపారు. పోలీసు బందోబస్తు ఉంటుందన్నారు. ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని, చీఫ్ సూపర్డెంట్ సాంబయ్య తెలిపారు.

నార్సింగిలో..

నవతెలంగాణ-నార్సింగి

తెలంగాణ వ్యాప్తంగా శుక్రవారం నుంచి పదవ తరగతి వార్షిక పరీక్షలు మొదలవుతున్నాయి. మండలం నుంచి 66 బాలురు, 49 బాలికలు మొత్తం మీద 115 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్ష రాయనుండగా అందులో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 105 శేరిపల్లి ఉన్నత పాఠశాల నుంచి 10 విద్యార్థులు ఉన్నారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాలను గురువారం మండల విద్యాధికారి మురళీ మోహన్ తనిఖీ చేసి వసతుల కల్పనపై ఆరా తీశారు. అనంతరం అధికారి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన త్రాగు నీరు, మురుగు దొడ్లు, పరీక్షకు కేటాయించిన గదులు, తదితర ఏర్పాట్లు అన్ని పూర్తి అయ్యాయని మురళీ మోహన్ తెలిపారు. పదోతరగతిలో సాధించిన మార్కులు భవిష్యత్తులో పై చదువులకు, ఉద్యోగాలకు చాలా అవసరం అని, విద్యార్థి జీవితంలో పదవ తరగతి ఒక మైలు రాయి అని తాజా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి అన్నారు. మండలం నుంచి పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి తమకు, తల్లి దండ్రులకు, మండలానికి మంచి పేరును తీసుకురావాలని కోరారు. ఈ ఏడు పరీక్షలు రాస్తున్న విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కృష్ణా రెడ్డి ఆకాంక్షించారు.

ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకోవాలి

నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్ కోరారు. మద్దూరు, దూల్మిట్ట, మండలంలోని ధర్మారం, కూటిగల్, గ్రామాలలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం లబ్దిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల,ను వెంటనే నిర్మించుకోవాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీరరాజు, పంచాయతీ కార్యదర్శులు అనిత, అశోక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

31 లోగా ఆస్తి పన్ను చెల్లించాలి

నవతెలంగాణ-దుబ్బాక

ఈ నెల 31 లోగా ఆస్తి పన్ను చెల్లించాలని కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. గురువారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి వార్డులో ఆయన పర్యటించారు. 5వ వార్డులో పాడైపోయిన బోర్‌లను మరమ్మతులు చేయిస్తామన్నారు. వార్డు ఆఫీసర్ లు, మాజీ సర్పంచ్ అధికం బాలకిషన్ గౌడ్, పలువురు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-అక్కన్నపేట

కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఉపాధి హామీ నిధుల నుండి నిధులు మంజూరు చేశారు. అక్కన్నపేట మండలం మోత్కులపల్లి గ్రామంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ గోపాల్ రెడ్డి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు, గొల్లపల్లి వీరాచారి, కర్ణకంటి నరేష్, చెరుకు సంపత్, బీజేపీ నాయకులు మోహన్ నాయక్, గూగులోత్ తిరుపతి నాయక్, తీగల శ్రీనివాస్, కసబోయిన సుమన్, గాదే రాజిరెడ్డి, తీగల చంద్రం, లకుపతి నాయక్ సలెంద్ర తిరుపతి, రవీంద్ర చారి, మడక అర్జున్, వడ్లూరి చంద్రమౌళి, వడ్లూరి రాజయ్య, వడ్లూరి వెంకటయ్య, వడ్లూరి మౌనిక, బత్తుల స్వరూప గ్రామ ప్రజలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం నాణ్యతలో రాజీ పడొద్దు

నవతెలంగాణ- దౌల్తాబాద్ 101

ప్రభుత్వ పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత విషయంలో రాజీ పడొద్దు అని దౌల్తాబాద్ మండల విద్యాశాఖ అధికారి గజ్జల కనకరాజు అన్నారు. గురువారం దౌలతాబాద్ మండలం అహ్మద్ నగర్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఉద్దేశంతో నూతన మెనూ ప్రవేశపెట్టిందని అలాగే మెనూ చార్జీలు కూడా పెంచడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెనూ ప్రకారమే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. అలాగే నాణ్యత విషయంలో రాజీ పడొద్దని నాణ్యమైన భోజనమే విద్యార్థులకు అందించాలన్నారు. దాదాపుగా ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులే విద్యనభ్యసిస్తారని అలాంటి విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులను అడిగి భోజనం రుచికరంగా ఉందా లేదా అని తెలుసుకోవడం జరిగిందన్నారు.విద్యార్థులు స్పందిస్తూ మధ్యాహ్నం భోజనం రుచికరంగా ఉంటుందని తెలియజేయడం జరిగిందన్నారు. అదే విధంగా విద్యార్థుల ప్రతిభను తనిఖీ చేసి, పాఠశాలలోని రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాయికం స్వాతి, మరియు సిఆర్పి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

కవిత్వం

కవిత్వం సమస్య పరిష్కారాలను చూపుతుంది
కవిత్వం విధివిధానాలను చూపుతుంది
కవిత్వం పలు విధాలుగా ఆలోచింపజేస్తుంది
కవిత్వం సమగ్ర ధోరణి కలిగి ఉంటుంది
కవిత్వం కవిని సమగ్రమైన దారిలో నడిపిస్తుంది
కవిత్వం సముచిత ఆలోచనలు చేస్తుంది
కవిత్వం మానవ మెదళ్లను చిలుకుతుంది
కవిత్వం కొన్నింటికి సా(వా)రధిగా పని చేస్తుంది
కవిత్వం సమాధానాలను యిస్తుంది
కవిత్వం సముచితంగా ఆలోచిస్తుంది
కవిత్వం సరిహద్దులను చెరిపేస్తుంది
కవిత్వం కొండలను దాటుతుంది
కవిత్వం విశ్వాంతరాలను తాకుతుంది
కవిత్వం గాయాలను మాన్పుతుంది
కవిత్వం కలహాలను మాన్పుతుంది
కవిత్వం విశ్వవీనీదిలో ఊరేగుతుంది
కవిత్వం అజరామరంగా నిలుస్తుంది



ఎలికట్టె అయిలయ్య జీహెచ్ఎం
నాగపురి, మండలం చేర్యాల
9989613096
నవతెలంగాణ-చేర్యాల

నవతెలంగాణ

చలివేంద్రం ప్రారంభించిన నగేష్ శెట్కార్



నవతెలంగాణ-మనూర్

యువనాయకుడు రాజు జన్మదినం సందర్భంగా మనూర్‌లో మాజీ ప్రణాళిక సభ్యులు నగేష్ శెట్కార్ గురువారం చలి వేంద్రాన్ని ప్రారంభించారు. వేసవిలో ప్రయాణికులు తాగడానికి చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం అభినం దనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు రవీందర్ పురం జాన్, మాజీ సర్పంచులు దిగంబర్ రెడ్డి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ గురుకుల పాఠశాల పురిఫైర్ వాటర్ ప్లాంట్



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నాగలిగిద్ద మండల పరిధిలోని కరస్‌గుత్తి గ్రామంలో గల ఎస్టీ గురుకుల పాఠశాలలో తహసీల్దార్ కవిత శివశంకర్ సహకారంతో ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్‌ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విఠల్ పాటిల్, గుండిరావు పాటిల్,అనిల్ పాటిల్, మాజీ సర్పంచు, పండరినాథ్ మాజీ, ఎంపీటీసీ,నారాయణ జాదవ్, సచిన్ పాటిల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, అంబ్రేష్ తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-సదాశివపేట

మండల పరిధిలోని నందికంది గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని విగ్రహ దాత గ్రామ మాజీ సర్పంచ్ కుందేన రాజు గురువారం ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి గ్రామంలోని,మండలంలోని పరిధిలోని దళిత నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పూలదండలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విగ్రహావిష్కరణ సభలో రాజు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. ప్రపంచ మేధావుల్లో బాబాసాహెబ్ అంబేద్కర్ ఒకరని కొనియాడారు. ఆయన కల్పించిన రిజర్వేషన్లతోనే తాను ఈ స్థాయికి ఎదిగానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వరుణ్ కుమార్ సమంతర ఎడిటర్, డి యాదయ్య ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్,మాజీ ఎంపీటీసీ సునీత సుధాకర్, ఉప సర్పంచ్ నల్లోల సునీల్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, కొండాపూర్ జగన్, అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణా తరగతులు

నవతెలంగాణ జహీరాబాద్

ఆచార్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బీఏ, బీకామ్, బీఎస్సీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఫిబ్రవరి 22న ప్రారంభమైన బజాజ్ ఫిన్ సర్వ్ శిక్షణా తరగతులు గురువారంతో ముగిసాయి. ఈ ముగింపు సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరికుమార్ మాట్లాడుతూ.. యువతకు చదువుతోపాటు స్కిల్ బేస్డ్ ఎడ్యుకేషన్ అందించడం ఆచార్య డిగ్రీ కళాశాల లక్ష్యమన్నారు. అందులో భాగంగానే ఈ 20 రోజుల ప్రోగ్రాంలో అనేక అంశాలను చర్చించడం జరిగిందన్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్,ఇన్సూరెన్స్ ,సెల్ఫ్ మేనేజ్మెంట్ , కమ్యూనికేషన్ స్కిల్స్ ఎట్ వర్కింగ్ ప్లేస్ ఈ అంశాలను దశలవారీగా ఈ రంగంలోని నిపుణులు శ్రీనివాస్ కోసూరి, ప్రతీక్ కుమార్, సుమిత్ బెనర్జీ, మునావర్ నూరి వివరించారు. విద్యార్థులు ఈ శిక్షణ తరువాత ఎంప్లాయ్మెంట్ డ్రైవ్‌కి వెళ్లి ఉద్యోగాలు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, టాస్క్ కోఆర్డినేటర్ నర్సింలు, 100 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో పట్టణాల అభివృద్ధి.. విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వలేదు

నవతెలంగాణ-సంగారెడ్డి

బడ్జెట్‌లో పట్టణాల అభివృద్ధి కి, విద్యవైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వలేదని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర అన్నారు. బడ్జెట్ కేటాయింపులు కాగితాలకే పరిమితం చేయకుండా, క్షేత్ర స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు నిధులు విడుదల అయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా పట్టణాల విస్తరణకు అనుగుణంగా పట్టణాల్లో మౌలిక సదుపాయల అభివృద్ధి రోడ్లు, మురుగు నీటి కాల్వలు మురుగు శుద్ధి కేంద్రాల అభివృద్ధి ఇతర మౌలిక సదుపాయల అభివృద్ధికి బడ్జెట్ లో తగిన ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. విద్య రంగానికి 15 శాతం పైగా కేటాయింపులు చేస్తామని గత అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చి.. నేడు 8 శాతం కూడా కేటాయింపులు చేయలేదన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని పలు గ్రామాల మాదిగ నాయకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గత 30 ఏండ్ల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడి సుప్రీంకోర్టులో జయించి అసెంబ్లీ లో తీర్మానం ఆమోదం తెలిపిన సందర్భంగా మందకృష్ణ మాదిగ అన్న కష్టఫలాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగకి.. ఆయనకు పద్మశ్రీ అవార్డు ఇచ్చినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గోపులారం భాగన్న, ఉపాధ్యక్షులు సి భాస్కర్, మాదిగ నాయకులు గడ్డం భాస్కర్, బాలన్న, సాయిబాబా, టీచర్ రాజు, సెక్రటరీ తుడుం రాజేందర్, తుల్జారామ్, ఉల్లాస్ తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు సర్వం సిద్ధం

- నేటి నుంచి ప్రారంభం కానున్న టెన్త్ ఎగ్జామ్స్
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్







నవతెలంగాణ-సదాశివపేట

నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పరీక్షా కేంద్రాల్లో సంబంధిత అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా సెంటర్ల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నారు.

సదాశివపేట పట్టణంలోని ఏడు కేంద్రాల్లో జరుగుతున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎంఈఓ శంకర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో టేబుల్లపై హాల్ టికెట్ నెంబర్ల కేటాయింపు, ఇతర సౌకర్యాలను గురువారం పరిశీలించారు. పట్టణంలోని ఏడు కేంద్రాల్లో మొత్తం 1194 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్టు తెలిపారు. విద్యార్థులు పరీక్ష రోజు ఉదయం 8:30 గంటలకు కేంద్రానికి చేరుకో వాలని, ఉదయం 8:45 నుంచి 9:30 గంటల వరకు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇస్తామన్నారు. 12:45 వరకు పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం కల్పించామని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు నిర్వహించి 144 సెక్షన్ అమలు చేయనున్నారని తెలిపారు.

కొండాపూర్ : నేడు జరగబోయే పదో తరగతి పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు ఏ విధంగా ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసినట్టు ఎంఈఓ దశరథ్ తెలిపారు. మల్కాపూర్ పాఠశాలలో 255 మంది, కొండాపూర్ పాఠశాలలో 163 మంది, తొగర్‌పల్లి పాఠశాలలో 230 మంది విద్యార్థులు నేడు పరీక్ష రాయనున్నారు. పరీక్ష కేంద్రాలలో పిల్లలకు ఫ్యాన్లు, విద్యుత్తు, నీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజు ఉదయం 09:30 నిముషాలు పరీక్ష మొదలవుతుందని..ప్రతి ఒక విద్యార్థి పరీక్ష కేంద్రానికి 30 నిమిషాలు ముందుగా ఉండాలన్నారు. విద్యార్థులందరికీ ఆల్ ద బెస్ట్ తెలిపారు.

న్యాల్‌కల్ : మెటల్‌కుంట, న్యాల్‌కల్, హద్నూర్, పది పరీక్ష కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని ఎంఈఓ మారుతి రాథోడ్ తెలిపారు. విద్యార్థులకు తాగునీరు, ఫర్నిచర్ విద్యుత్, వైద్య తగు సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. సీసీ కెమెరా నిఘా పరీక్షలు ప్రారంభంకానున్నాయి. సమయానికి పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలన్నారు.

చౌటకూర్ : పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఎంఈఓ బాలయ్య తెలిపారు. చౌటకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోర్పోల్, సుల్తాన్‌పూర్, బొమ్మ రెడ్డి గూడెం ఆశ్రమ పాఠశాల, చౌటకూర్ పాఠశాలలకు చెందిన తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు మొత్తం 144 మంది పరీక్ష రాయనున్నారు. అదేవిధంగా శివంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గొంగ్లూర్, ఫసల్ వాది, సంగారెడ్డి గ్రామ శివారులోని శిశు మందిర్, ఇస్మాయిల్ ఖాన్ పేట్, శివంపేట పాఠశాలలకు చెందిన తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు మొత్తం 231 మంది పరీక్ష రాయనున్నట్టు తెలిపారు.మొదటిసారిగా శివంపేట పాఠశాలను పరీక్ష కేంద్రంగా ఏర్పాటు చేసినట్టు వివరించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సమయానికి రావాలని తెలియజేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ తెలిపారు.

మునిపల్లి : పరీక్షలు సజావుగా జరిగేందుకు సర్వం సిద్ధం చేశామని మండల విద్యాధికారి భీమ్ సింగ్ అన్నారు. మండలంలో మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు (కంకోల్ జెడ్పీహెచ్ఎస్, మునిపల్లి మోడల్ స్కూల్, బుదేరా ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెద్దచెల్మెడజెడ్పిహెచ్ఎస్) తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల్లో521 ఉంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలి పారు. పరీక్ష కేంద్రాలకు మొత్తం నలుగురు చీఫ్ సూపరింటెంట్, నలుగురు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, 45 మంది ఇన్విజిలేటర్లలో కేటాయించామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. విద్యార్థులకు తాగునీరు, హైలెట్లు, బెంచీలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్టు చెప్పారు.

చట్టసభల్లో బిల్లుల ఆమోదం చారిత్రాత్మక విజయం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌తో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభలో ఆమోదించడం చారిత్రాత్మకమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుల్లగూర్ల జైపాల్ రెడ్డి లు అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్‌గౌడ్ పిలుపుతో.. బొల్లారం మున్సిపాలిటీలోని జ్యోతి థియేటర్ వద్ద రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ చిత్రపటాలకు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం చేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంపు కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీ విజయంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, నరసింహ రాజు, నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రమణయ్య, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, చక్రపాణి, దీనానాద్, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నాయీ బ్రాహ్మణ సేవ సంఘం మండలాధ్యక్షులు బోనోల్ల గంగారాం ఆధ్వర్యంలో చలివేంద్రంను గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉండడంతో ప్రయాణికులకు, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో గ్రామాధ్యక్షులు చెన్నయ్య, సంఘ నాయకులు కాశీపతి, నగేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం

నవతెలంగాణ-అమీన్‌పూర్



ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్స్ 42 శాతం పెంపనకు అసెంబ్లీలో బిల్లులు పాస్ చేసిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చిత్రపటాలకు పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశాలతో అమీనపూర్ మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తోందన్నారు. కార్యక్రమంలో బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ బి.సుధాకర్ యాదవ్, మాజీ ఎంపిటిసి దేవదానం, మున్సిపాలిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మన్నె రవీందర్, సెక్రెటరీ రమేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మనూర్

మండల కేంద్రమైన మనూర్‌లో కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌గౌడ్ చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం చేశారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేయడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రాఘవ చారి, సుభాష్ పాటిల్, దిగంబర్ రెడ్డి, బ్రహ్మా నంద రెడ్డి, దత్తు బీరదార్, సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ విద్యార్థులకు పరీక్ష అట్టల పంపిణీ

నవతెలంగాణ-కొండాపూర్



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో టీజీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు మర్రి ప్రదీప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష అట్టలు, జామెంట్రీ బాక్స్‌లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలు అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నత చదువు చదవాలని సూచించారు. నేడు జరగబోయే పదో తరగతి పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలవాలన్నారు. అనంతరం హాల్ టికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్,స్ఓ కవిత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.